

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

దేశంలోనే మొదటిసారిగా కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించి అమలు చేసిన రాజకీయ పార్టీ టీడీపీనే. కార్యకర్తల జీవనోపాధి, వారి పిల్లల చదువులు, విదేశాల్లో ఉద్యోగాల కల్పన, వివాహాలకు ఆర్థిక సాయంతో పాటు, మరణాల సందర్భంలోనూ అండగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో నాలుగేళ్లుగా నడుస్తున్న విధ్వంసపాలనపై ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతున్న టీడీపీ కార్యకర్తలకు అండగా నిలుస్తామని, వారిని కార్యోన్ముఖులను చేసి విధ్వంసపాలనకు చరమగీతం పలుకుతాం. – నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## టిడ్కో ఇళ్లు తాకట్టుపెట్టి తెచ్చిన రూ. 10వేల కోట్లు ఎటు పోయాయి?

జగన్‌రెడ్డిని నిలదీసిన బొండా



4



### జగన్ కేసుల కదలికలపై

# వైసీపీ శిబిరంలో కలవరం!

- 'సాక్షి' వైఖరితో వెల్లడైన ఆందోళన
- కేసుల సత్వర విచారణపై సుప్రీంకోర్టు కీలక తీర్పుని ప్రచురించని కపట సాక్షి
- త్వరలో పండనున్న జగన్ పాపాల వార్తలు పాఠకులకు చేరకూడదన్న దురాలోచన
- గుమ్మడి కాయ దొంగ తీరున వ్యవహరిస్తున్న జగన్ శిబిరం

2

దేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై నమోదైన పలు క్రిమినల్ కేసులు సంవత్సరాల పాటు విచారణకు రాకపోవడం.. నేరారోపణలకు గురైన వారు యథేచ్ఛగా శాసనప్రక్రియలో పాల్గొనడం.. ప్రజాప్రతినిధులుగా తమ అధికారాన్ని దుర్వినియోగపరచడం ప్రజాస్వామ్య ప్రేమికులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో అట్టి కేసుల సత్వర విచారణ కోసం గురువారం ఇచ్చిన కీలకతీర్పులో సుప్రీం కోర్టు పలు మార్గదర్శకాలను జారీ చేసింది.



### ఓటమి భయంతోనే

## వైసీపీ దాడులు: లోకేష్

అమరావతి: వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకునే టీడీపీ నేతలపై దాడులకి తెగబడుతున్నారని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం భీమవరం టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు మునిరత్నం నాయుడుపై వైసీపీ నేత కొటాల చంద్రశేఖర్ రెడ్డి అనుచరులు హత్యాయత్నానికి పాల్పడటం దారుణం అన్నారు. మునిరత్నం నాయుడు పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది.. ఆయన త్వరగా కోలుకోవాలని లోకేష్ ఆకాంక్షించారు. ఆయనకు అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందన్నారు. వైసీపీ ఫ్యాక్షన్ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్‌పై

## విచారణ 15కి వాయిదా

- సీఐడీ పదేపదే వాయిదాలు కోరడంపై ఆగ్రహం
- ఇదే చివరి వాయిదా అని స్పష్టం చేసిన హైకోర్టు



అమరావతి: స్కిల్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ప్రధాన బెయిల్ పిటిషన్‌పై విచారణను రాష్ట్ర హైకోర్టు ఈ నెల 15వ తేదీకి వాయిదా వేసింది. శుక్రవారం హై కోర్టులో చంద్రబాబు పిటిషన్‌పై విచారణ జరగాల్సి ఉండగా ప్రభుత్వ అదనపు ఏజీ హాజరు కాలేదనే కారణంగా తమకు మరింత సమయం కావాలని, విచారణను వాయిదా వేయాలని ఏపీ సీఐడీ పీపీ వివేకానంద కోరటంతో విచారణను న్యాయస్థానం వాయిదా వేసింది. తొలుత ఈ నెల 22 వ తేదీకి వాయిదా వేయలని పీపీ కోరారు. ఆయన అభ్యర్థనను న్యాయస్థానం తోసిపుచ్చింది. 15వ తేదీకి వాయిదా వేస్తూ మరోసారి గడువు పొడిగించేది లేదని స్పష్టం చేసింది.

కేసు విచారణకు వచ్చిన ప్రతి సారి సీఐడీ అధికారులు ఏదో ఒక కారణంతో వాయిదాలతో కాలయాపన చేయడం పరిపాటిగా మారింది. అన్ని ఆధారాలు సేకరించిన తరువాతనే బాబుని అరెస్టు చేశామంటూ పదేపదే చెబుతున్న అధికారులు ఇలా వాయిదాలతో నెట్టుకురావడం ఏమిటని న్యాయ నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

- మిగతా 2లో..

### చెవిరెడ్డి తన చెంచాలను

## అదుపులో పెట్టుకోవాలి

మునిరత్నం నాయుడుపై వైసీపీ దాడిని ఖండించిన అచ్చెన్నాయుడు



అమరావతి: తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం, భీమవరం గ్రామ టీడీపీ అధ్యక్షుడు మునిరత్నం నాయుడు పై వైసీపీ గూండాల దాడిని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. మద్యం, గంజాయి మత్తులో చెవిరెడ్డి అనుచరులు కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, నవీన్ రెడ్డి, తదితరులు ఇష్టానుసారంగా దాడికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెవిరెడ్డి భాష్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి తన చెంచాలను అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

- మిగతా 2లో..

## ఏమిటీ అక్రమ నిర్బంధాలు!

### పోలీసులపై హైకోర్టు ఆగ్రహం

### ఎన్ని సార్లు మందలించినా మారని ఖాకీల తీరు

అమరావతి: ఏపీ పోలీసుల తీరుపై రాష్ట్ర హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసులు పాల్పడుతున్న అక్రమ నిర్బంధాలను తప్పుబట్టింది. అక్రమంగా నిర్బంధించడం మానవ హక్కుల ఉల్లంఘనేనని నెల్లూరు నగరంలోని వేదాయపాలెం సీఐ,

- మిగతా 2లో..

### కిలారు రాజేష్‌ను పోలీసులతో చంపించేందుకు

## జగన్‌రెడ్డి కుట్ర: వర్ల

విధులు మరిచి జగన్ సేవలో తరిస్తున్నారని పోలీసులపై విమర్శ

3

### రాజేష్ విషయంలో పొరపాటు జరిగింది

## హైకోర్టులో సీఐడీ ఒప్పుకోలు

**కౌంటర్ దాఖలుకు సమయం కోరిన సీఐడీ, విచారణ 17కు వాయిదా**

అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనకు ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ టీడీపీ నేత, లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. 161, 91 సెక్షన్‌ల కింద తనకు నోటీసు లు ఇవ్వడాన్ని కిలారు రాజేష్ హైకోర్టులో సవాల్ చేశారు.

- మిగతా 2లో..

చైతన్యరథం

## స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్‌పై విచారణ 15కి వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసులో నిందితులందరూ ఇప్పటికే రెగ్యులర్ లేదా ముందస్తు బెయిలు పొందగా, ఇదే కేసులో 37వ నిందితుడైన చంద్రబాబుకు మాత్రం బెయిలు దక్కకపోవడంపై న్యాయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రధాన నిందితులు బెయిలు పొందాక మిగిలిన నిందితులకు బెయిలు దక్కడం సర్వసాధారణమని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ కేసులో చంద్రబాబు ఒక్కరికే బెయిలు రావాల్సి ఉంది. ఈ కేసులో ఆయన 52 రోజులు జ్యుడిషియల్ కస్టడీలో గడిపారు. మిగిలిన నిందితులెవరూ లేనంత కాలం చంద్రబాబు జైల్లో ఉన్నారు. ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) మాజీ ఎండీ, మొదటి నిందితుడు గంటా సుబ్బారావుతో పాటు మిగిలిన నిందితులందరూ ఇప్పటికే బెయిలు పొందారు. బెయిలు పొందినవారిలో సీమెన్స్ సంస్థ, డిజైన్‌టెక్‌కు చెందిన ఎండీ, సీఎండీలు ఉన్నారు. సీమెన్స్ సీనియర్ డైరెక్టర్‌గా పనిచేసిన జీవీఎస్ భాస్కర్‌కు సైతం సుప్రీంకోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ముందస్తు బెయిలును తాజాగా పూర్తిస్థాయి బెయిలుగా మార్చింది. ఇదే కేసులో ఐఏఎస్ అధికారిణి, భాస్కర్ భార్య అపర్ణకూ హైకోర్టు ముందస్తు బెయిలు ఇచ్చింది. ప్రధాన నిందితులు ఇప్పటికే బెయిలు పొందారని, అపర్ణకు బెయిలివ్వడం తప్పెలా అవుతుందని ఆ సందర్భంలో హైకోర్టు పేర్కొంది. నైపుణ్యాభివృద్ధి సంస్థ నిధుల దుర్వినియోగం ఆరోపణలతో సీఐడీ నమోదు చేసిన కేసులో నిందితులందరికీ దిగువ, హైకోర్టు, సుప్రీంకోర్టు ఉపశమనం కలిగించాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదుచేసిన కేసులో సైతం డిజైన్‌టిక్ సంస్థకు చెందినవారు బెయిలు పొందారు. 37వ నిందితుడిగా ఉన్న చంద్రబాబు సుదీర్ఘ న్యాయపోరాటం చేసిన తరువాతనే ఆరోగ్య కారణాల రీత్యా మధ్యంతర బెయిలు సాధించగలిగారు. రెగ్యులర్ బెయిల్ పై విచారణను సీఐడీ వాయిదాల పేరుతో సాగదీస్తోంది.

## ఏమిటీ అక్రమ నిర్బంధాలు!

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ఐలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసులపై చర్యలకు తగిన ఫోరాన్ని ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు వెసులుబాటు కల్పించింది. వేదాయపాలెంలో చీటింగ్ కేసుకు సంబంధించి వడ్లపల్లి విజయ్ కుమార్‌ను అక్టోబరు 25న పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భర్త ఆచూకీ చెప్పాలంటూ విజయ్ భార్య రోజుల తరబడి స్టేషన్ చుట్టూ తిరిగినా పోలీసులు పట్టించుకోలేదు. చివరికి నిందితుడు విజయ్ జైలులో ఉండగా తీసిన ఫోటోతో ఈ నెల 8న అతడి భార్య హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసింది. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్న ఫొటోను కూడా కోర్టుకు సమర్పించారు. భర్త ఆచూకీ చెప్పాలని రోజుల తరబడి పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే పోలీసులు ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం కేసు నమోదు చేసినట్టు చూపించటంపై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. చీటింగ్ కేసులో అదుపులోకి తీసుకున్న వ్యక్తిని రోజుల తరబడి అక్రమ నిర్బంధంలో ఎందుకు ఉంచాల్సి వచ్చిందని విచారణ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. భార్య, పిల్లలు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసులపై చర్యల కోసం, పరిహారం కోసం తగిన ఫోరాన్ని ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు వెసులుబాటు కల్పించింది.

జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీ పోలీసుల తీరును హైకోర్టు పలుమార్లు తప్పుబట్టింది. రాష్ట్రంలో చట్ట నిబంధనలు అమలవుతున్నాయా అని సూటిగా ప్రశ్నించింది. అనేక సందర్భాల్లో రాష్ట్ర డీజీపీ, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పలుమార్లు కోర్టుముందు హాజరు కావాల్సివచ్చింది. డీజీపీగా ఉంటూ మాతో చెప్పించుకుంటారా... అని ప్రశ్నించినా పోలీసుల తీరులో మాత్రం మార్పు రావటం లేదు. చట్టాన్ని వైసీపీ నేతల చుట్టంగా మార్చేశారు.

### రాజేష్ విషయంలో పొరపాటు జరిగింది

# హైకోర్టులో సీఐడీ ఒప్పుకోలు

(మొదటి పేజీ తరువాయి)

తనకు నోటీసులు ఇచ్చి విచారణలో బెదిరించిన వైనాన్ని పిటిషన్‌లో రాజేష్ వివరించారు. తనకు నోటీసులు ఇవ్వటం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. రాజేష్ తరపున హైకోర్ట్‌లో సీనియర్ న్యాయవాది ఆదినారాయణ రావు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించగా, రాజేష్ తరపున ఆదినారాయణ రావు వాదనలు వినిపిస్తూ ఎల్‌ఓసీ(లుక్ అవుట్ సర్క్యులర్)లో రాజేష్‌ను నిందితుడిగా చూపించిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మళ్లీ 161, 91కింద నోటీసులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు రాజేష్‌ను వెంబడించిన విషయాన్ని కూడా కోర్టుదృష్టికి న్యాయవాది తీసుకువచ్చారు.

అప్పుడు గతుక్కుమన్న సీఐడీ న్యాయవాది తాము ఎల్‌ఓసీ పొరపాటున ఇచ్చామని చెప్పుకొచ్చారు. తాము రాజేష్‌ను నిందితుడిగా పేర్కొనలేదని చెప్పారు. పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. దీంతో ఈ పిటిషన్‌పై విచారణను హైకోర్టుల ఈనెల 17కు వాయిదా వేసింది.

సీఐడీ వ్యవహారశైలి చూస్తూంటే..చట్టంతో చెలగాటం అడుతున్నారని ఎవరికైనా అర్థమైపోతుంది. ఆధారాల్లేని కేసులు పెట్టడం.. అడ్డగోలుగా అరెస్టులు చేయడం.. టార్గెట్ గా పెట్టుకున్న వారిని ఎలాగోలా కొన్నాళ్లు జైల్లో ఉంచడం అన్నట్లుగా సాగిపోతోంది. తెలంగాణ హైకోర్టులో కూడా ఇలా మార్గదర్శి ఎండీ మీద తప్పుడు లుకౌట్ నోటీసులు జారీ చేసి చీవాట్లు తిన్నది.

### రాజేష్‌పై రెక్కీ చేసింది ఏపీ పోలీసులేనా..

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో గతంలో సీఐడీ ఎదుట కిలారు రాజేష్ హాజరయ్యారు. సీఐడీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఆయన హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారని ఏపీ సీఐడీకి తెలుసు. కనుక విచారణకు హాజరవ్వాలని కోరుతూ నోటీసులు ఇవ్వాలన్నా, అరెస్ట్ చేయాలన్నా ఎటువంటి ఇబ్బందీ లేదు. చట్ట ప్రకారం చేయవచ్చు. కానీ అలా చేయకుండా మూడు రోజుల క్రితం ఆయన తన కుమార్తెను స్కూలు నుంచి తీసుకువచ్చేందుకు బయలుదేరినప్పుడు కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆయన వాహనాన్ని వెంబడించారు. వారు వైసీపీకి చెందిన వ్యక్తులని అనుమానించిన రాజేష్ వారిని, వారి వాహనాలను నంబర్లతో సహా ఫోటోలు తీసి, జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సమర్పించి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు సెక్షన్స్ 341,506 కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. వారు సంచరించిన ప్రాంతాలలోని సీసీ కెమెరా రికార్డింగులు, రాజేష్ సమర్పించిన వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్ల ఆధారంగా దర్యాప్తు చేసి వారు ఏపీ ఇంటలిజన్స్ విభాగంలో కౌంటర్ ఇంటలిజన్స్ పోలీసులై ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. వారిలో ఒకరు హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులని అనుమానిస్తున్నారు. వారు సివిల్ దుస్తులు ధరించి కిలారి రాజేష్‌ని వెంబడించిన్నట్లు భావిస్తున్నారు. వారిలో ఒక వ్యక్తి వాహనానికి ఉన్న నంబర్ ప్లేట్ నకిలీదని జూబ్లీహిల్స్ పోలీసులు గుర్తించారు.

కౌంటర్ ఇంటలిజెన్స్ పూర్తిగా ఉగ్రవాద నిరోధక విభాగం. అందు కోసమే పని చేయాలి. కానీ రాజకీయ నేతలపై నిఘా కోసం ఆ విభాగాన్ని వాడుకుంటున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు అసాంఘిక శక్తులుగా మారి .. రెక్కీ నిర్వహించడం.. సంచలనంగా మారుతోంది. కిలారు రాజేష్ ను గురి పెట్టి భారీ కుట్ర చేస్తున్నారని, ఇందులో పోలీసులు భాగం అవుతున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసుల ద్వారా రాజేష్ కుటుంబానికి హాని కలిగించే కుట్రను పెద్ద ఎత్తున చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఏపీ పోలీసుల వ్యవహారశైలి పూర్తిగా దారి తప్పింది. రాజకీయ కుట్రలకే కాదు, భౌతిక దాడులకు.. రాజకీయ ప్రత్యర్థుల హత్యలకూ వారు పావుగా మారుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పుడు అవి మరింత ఎక్కువగా బలపడుతున్నాయి.

## చెవిరెడ్డి తన చెంచాలను అదుపులో పెట్టుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఓటమి అంచున వైసీపీ వేలాడుతున్నందునే దాడులకు పాల్పడుతోందని మండి పడ్డారు. ముఖ్యమంత్రి గాల్లో తిరుగుతూ... శాంతి భద్రతలు గాలికొదిలేశారని, ఎన్ని దాడులు, బెదిరింపులకు దిగినా టీడీపీ వెనకడుగు వేయదన్న విషయాన్ని వైసీపీ గూండాలు గుర్తుంచు కోవాలన్నారు.

పవిత్రమైన తిరుపతి పరిసర ప్రాంతాల్లో అలజడి సృష్టిస్తున్నారని, మునిరత్నం నాయుడుపై దాడిచేసి నగదు, బంగారం కూడా లాక్కెళ్లి బందిపోటు ముఠాను తలపించారని దుయ్యబట్టారు. దాడి చేసిన వైసీపీ నేతలపై ఎస్పీ పరమేశ్వరరెడ్డి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ దాడిలో మునిరత్నం తీవ్రంగా గాయపడ్డారని, మునిరత్నం కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

### టీడీపీ నాయకుడిపై దాడి

తిరుపతి: చంద్రగిరి మండలం, భీమవరం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మునిరత్నం నాయుడిపై వైసీపీ నేతలు బండరాళ్లతో దాడి చేశారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగానే ఉంది. ఆ దాడి వివరాల్లోకి వెళితే.. భీమవరం పంచాయతీలో మూలపల్లెకు చెందిన ఈశ్వరి, ఆమె మామ అన్నారెడ్డిలకు మధ్య పొలం వివాదం జరుగుతోంది. ఈ క్రమంలో ఈశ్వరి చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. గ్రామస్తుల సమక్షంలో పంచాయతి నిర్వహించుకుని, సమస్య పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు. ఈశ్వరికి మద్దతుగా భీమవరం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మునిరత్నం నాయుడు రాగా.. అన్నారెడ్డికి మద్దతుగా వైసీపీ నాయకుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి వచ్చారు.

పంచాయతి తెగకపోవడంతో చంద్రగిరి నుంచి స్వగ్రామం భీమవరానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వైసీపీ నాయకుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, ఆయన అనుచరులు వచ్చి టీడీపీ నాయకుడు మునిరత్నంపై బండరాళ్ళతో తలపై తీవ్రంగా కొట్టారు. ఆపై చేతికి ఉన్న బంగారు కడియం, రూ.10 వేలు నగదు దోచుకుని పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాగా.. ముని రత్నం నాయుడిపై దాడి సమాచారం తెలుసుకున్న చంద్రగిరి టీడీపీ ఇన్చార్జ్ పులివర్తి నాని వెంటనే హాస్పిటల్‌కు చేరుకున్నారు. మునిరత్నం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం స్విమ్స్‌కు తరలించారు.

# జగన్ కేసుల కదలికలపై వైసీపీ శిబిరంలో కలవరం

(మొదటి పేజీ తరువాయి)

ఈ తీర్పు దేశవ్యాప్తంగా అన్ని మాధ్యమాల్లో ప్రముఖంగా ప్రచారమైంది. జగన్ రెడ్డి అక్రమ మానసపత్రిక 'సాక్షి' మాత్రం దీని గురించి ఒక్క అక్షరమైనా రాయలేదు. 'సత్యమేవ జయతే' నినాదంగా చెప్పుకునే కపట సాక్షి తన ఈ వైఖరితో జగన్ రెడ్డి శిబిరంలో నెలకొన్న కలవరానికి స్పష్టంగా అద్దం పట్టింది.

ఈ ఒక్క సంఘటనే కాకుండా.. గత కొద్ది రోజుల్లో సంవత్సరాల తరబడి విచారణకు నోచుకోని పలు జగన్ కేసులకు సంబంధించి వివిధ న్యాయస్థానాల్లో ఆదేశాలు, వ్యాఖ్యలు వచ్చాయి. జనసేన నేత చేగొండి హరిరామజోగయ్య జగన్ కేసుల్లో సుదీర్ఘ ఆలస్యాన్ని ప్రశ్నిస్తూ, సత్వర విచారణ కోరుతూ తెలంగాణ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం వేయడం.. దాన్ని న్యాయస్థానం విచారణకు స్వీకరించడం, అదేవిధంగా వైసీపీ లోక్ సభ సభ్యుడు రఘురామకృష్ణంరాజు సుప్రీంకోర్టుని ఆశ్రయించడానికి సంబంధించి పలురోజులుగా వార్తలు వచ్చాయి. వాటన్నింటిని కూడా రాష్ట్రంలోని పలు ప్రచార మాధ్యమాలు విస్తృతంగా ప్రచారం చేశాయి... ఒక్క 'సాక్షి' తప్ప. అదే బాటలో సాక్షి టీవీ.

### అధికార శిబిరంలో కలవరం

ఈ విధంగా జగన్ రెడ్డిపై నమోదైన పలు కేసులకు సంబంధించి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కదలికలు కనిపించడం వైసీపీ శిబిరంలో కలవరం రేపింది. ఈ కేసుల్లో తీర్పులు ఎన్నికలకు ముందు వచ్చే అవకాశం తక్కువైనా, విచారణలు మొదలైతే అందులో భాగంగా వెల్లడయ్యే వార్తలు, విషయాలకు సంబంధించి ప్రచారమాధ్యమాల్లో విస్తృత వ్యతిరేక ప్రచారం వచ్చే అవకాశం ఉన్నందున వైసీపీ నాయకులు, శ్రేణులు భయానికి గురవుతున్నట్టు విశ్వసనీయమైన సమాచారం.

ఈ కలవరాన్ని కప్పిపుచ్చేందుకు అట్టి జగన్ వ్యతిరేక వార్తలకు సంబంధించి నామమాత్రంగా నైనా పాఠకులకు తెలియకుండా చేయడానికి 'సాక్షి' విఫలయత్నం చేస్తోంది.

రాష్ట్రప్రజలకు సమాచారం చేరవేసే సాధకాలు, కేవలం సాక్షి టీవీ, సాక్షి దినపత్రికలు మాత్రమే అన్నట్టు ఈ రెండు అధికారపక్ష బాకాలు జగన్‌రెడ్డి వ్యతిరేకవార్తలను కప్పిపుచ్చటానికి విఫలప్రయత్నం చేస్తున్నాయి. ఇంటర్నెట్ యుగంలో, విస్తృత సోషల్ మీడియా వ్యాప్తితో ఏ సమాచారమైనా ఏదో ఒక విధంగా అచిరకాలంలోనే ప్రేక్షకులకు చేరుతుంటే, జగన్ సొంత మీడియా వ్యవహరిస్తున్న తీరు గుమ్మడి కాయ దొంగ ఎవరంటే తాను భుజాలు తడుముకున్న చందంగా ఉంది. తద్వారా జగన్ రెడ్డి అక్రమాలను సాక్షి మీడియా అంగీకరిస్తోంది.

ఎప్పటికైనా చేసిన పాపం వెల్లడవుతుందన్న నానుడి మేరకు అధికారంలోకి రాకముందు తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని చేసిన అవినీతి నిర్వాకాలు.. అధికారంలోకి వచ్చాక విశృంఖలంగా చేసిన దుర్మార్గాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు సుపరిచితం అయ్యాయి. అధికారంలోకి రాకముందు చేసిన అవినీతికి సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ 18 కేసులు పెట్టి ఛార్జ్ షీట్లు కూడా దాఖలు చేశాయి. అయితే గత పదేళ్లుగా అవి విచారణకు నోచుకోలేదు. వ్యవస్థల్లోని పలు లొసుగుల ఆసరాగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన మీద ఉన్నకేసుల్లో విచారణ జరక్కుండా చేయగలిగారు.

అయితే.. సుప్రీంకోర్టు, తెలంగాణ హైకోర్టుల తాజా నిర్ణయాలతో జగన్ రెడ్డికి ఇబ్బందులు తప్పవని న్యాయనిపుణుల అభిప్రాయం. కనుకనే.. జగన్ రెడ్డి సొంత మీడియా వాటికి సంబంధించిన అన్నివార్తలపై నిషేధాన్ని విధించి, జగన్ శిబిరంలో పేరుకుపోతున్న కలవరాన్ని ఎత్తిచూపిందని వారంటున్నారు.

*సత్యమేవ జయతే !*

# కిలారు రాజేష్‌ను పోలీసులతో చంపించేందుకు జగన్‌రెడ్డి కుట్ర: వర్ల

### విధులు మరిచి జగన్ సేవలో తరిస్తున్నారని పోలీసులపై విమర్శ

అమరావతి: పోలీసుల సహకారంతో ప్రతిపక్ష పార్టీ నాయకులను భౌతికంగా ఇబ్బందులు పెట్టటం, భౌతికంగా అంతమొందించేందుకు జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో టీడీపీ నాయకుడు కిలారు రాజేష్‌పై కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు రెక్కీ నిర్వహించడాన్ని ఆయన తప్పుబట్టారు. శుక్రవారం టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులను పోలీసుల సహకారంతో అడ్డు తొలగించుకొని రాబోయే ఎన్నికల్లో గెలవాలని జగన్ రెడ్డి కుట్ర పన్నుతున్నాడని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇందులో భాగంగానే మా పార్టీ ముఖ్య నాయకుడు కిలారు రాజేష్‌పై ఏపీ పోలీసులు హైదరాబాద్‌లో రెక్కీ చేపట్టారు. రెక్కీ చేపట్టిన వారిలో కౌంటర్ ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులును హైదరాబాద్ పోలీసులు గుర్తించారు. అతనితో పాటు ఉన్న మరో ముగ్గురు ఎవరు? పులివెందుల రౌడీలా.. కిరాయి హంతకులా? వాళ్లు ఎవరో డీజీపీ సమాధానం చెప్పాలి. మా పార్టీ నాయకుడు కిలారు రాజేష్‌ను వెంబడించి ఫోటోలు తీయాల్సిన అవసరం ఏంటి? ముఖ్య నాయకులను అందరినీ చంపేసి ఎన్నికలు చేసుకుంటారా? తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కొందరు హైదరాబాద్‌లో ఉన్నారు. తరచూ వెళ్ళి వచ్చే వారి కదలికలను గమనించటానికి ఎన్ని షాడో పార్టీలు వెంటాడుతున్నాయో ఏపీ డీజీపీ, ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. మీకు ఏం హక్కు ఉందని మా నాయకుల స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారు? ఇది రాజ్యాంగ విరుద్ధం. కిలారు రాజేష్‌ను చంపేయటానికే రెక్కీ నిర్వహించటం, కదలికలను గమనించటం వంటివి చేస్తున్నారా? షాడో పార్టీలో ఉన్న వారు పోలీసులేనా లేదా పులివెందులకు చెందిన జగన్ రెడ్డి రౌడీ బ్యాచా? కిరాయి హంతకులా? జగన్ రెడ్డి ఈ రోజు ఉంటాడు రేపు పోతాడు. కానీ అధికారులు శాశ్వతం. జగన్ రెడ్డికి భజన చేయటం డీజీపీ ఆపాలి. జగన్ రెడ్డికి సేవ చేయటానికే డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ఉన్నాడు. కేవలం జగన్ మోహన్ రెడ్డి సేవలోనే తరిస్తారా.. లేదా రాష్ట్ర ప్రజలకు కూడా సేవ చేస్తారో సమాధానం చెప్పాలని వర్ల డిమాండ్ చేశారు.

జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి పోలీసులు వారి విధి, విధానాలను మరిచిపోయారు. పోలీసు వ్యవస్థ క్రైమ్ మీటింగ్‌లు, డ్యూటీ మీట్‌లు, వార్షిక తనిఖీలు చేయకుండా.. కేవలం జగన్ సేవలో తరించటం కర్తవ్యం కాదు. ప్రజలకు న్యాయం చేయాలి, శాంతి భద్రతలను కాపాడాలని పోలీసులకు లేదు. తెలుగుదేశం పార్టీకి చెందిన వందలాది మందిపై కేసులు పెట్టారు. అరెస్టు చేశారు. కానీ ఒక్క కేసులోనూ పూర్తిస్థాయి ఛార్జ్‌షీట్‌లు లేవు. పోలీస్ స్టేషన్‌లో ఏం జరుగుతుందో ఇన్స్‌పెక్షన్ చేయటమే లేదు. పోలీసింగ్‌ను మర్చిపోయి జగన్ జిందాబాద్ అనటంలో పోలీసు శాఖ నిమగ్నమైనందుకు బాధగా ఉంది. సోషల్ మీడియా పోస్టింగ్స్‌పై నేను 45 కంప్లైంట్‌లు ఇచ్చాను. కానీ అవి ఏమయ్యాయో తెలియదు, పోలీసుల నుంచి కనీసం స్పందన కూడా లేదు.



కిలారు రాజేష్‌తో పాటు మా నాయకులపై ఎన్ని షాడో పార్టీలు పనిచేస్తున్నాయో శ్వేత పత్రాన్ని విడుదల చేసే దమ్ము డీజీపీకి ఉందా? హైదరాబాద్ పోలీసులు కేసును నమోదు చేసి, కేసును తీవ్రంగా పరిగణించి దర్యాప్తు చేస్తున్నారు. టెర్రరిస్టులు, నక్సలైట్లు, జాతీయ-అంతర్జాతీయ విద్రోహ శక్తుల కదలికలను గమనించవలసిన కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులను తెలుగుదేశం నాయకులపై ప్రయోగించటం చట్ట వ్యతిరేకం. కిలారు రాజేష్‌ను వెంబడించిన ఆ నలుగురిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. కిలారు రాజేష్‌పై రెక్కీ నిర్వహించడం పౌరహక్కులకు భంగం కలిగించడమేనని వర్ల రామయ్య అన్నారు.

### అసైన్డ్ భూముల కేసుపై

## విచారణ 22కి వాయిదా




అమరావతి: రాజధాని అసైన్డ్ భూముల కేసు విచారణను హైకోర్టు వాయిదా వేసింది. రాజధాని అసైన్ భూముల కేసును రీ ఓపెన్ చేయాలంటూ హైకోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మాజీమంత్రి నారాయణ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఇప్పటికే విచారణ పూర్తి చేసి తీర్పును రిజర్వ్ చేసింది. అయితే కొత్త ఆధారాలు లభించినందున ఈ కేసును రీ ఓపెన్ చేయాలని సీఐడీ పిటిషన్‌లో కోరింది. సీఐడీ పిటిషన్ హైకోర్టులో శుక్రవారం విచారణకు వచ్చింది. సీఐడీ విజ్ఞప్తి మేరకు కేసు విచారణను నవంబర్ 22కు హైకోర్టు వాయిదా వేసింది. కాగా.. రాజధాని అసైన్డ్ భూముల వ్యవహారంలో వైసీపీ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి 2021 ఫిబ్రవరి 24 ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ పోలీసులు టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి పి.నారాయణపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టంతో పాటు ఏపీ అసైన్డ్ భూముల బదిలీ నిరోధక చట్టం, ఐపీసీలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు కొట్టేయాలంటూ హైకోర్టులో నారాయణ, తదితరులు వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి.. 2021 మార్చి 19న కేసు విచారణపై స్టే ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధాన వ్యాజ్యాలపై ఈ ఏడాది ఆగస్టులో న్యాయస్థానం విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో ఆగస్టు 30న తీర్పును రిజర్వు చేసింది.

## చంద్రబాబుపై పీటీ వారెంట్.. విచారణ డిసెంబర్ 1కి వాయిదా

విజయవాడ: ఫైబర్‌నెట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై సీఐడీ వేసిన పీటీ వారెంట్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో విచారణ డిసెంబర్ 1కివాయిదా పడింది. చంద్రబాబుపై సీఐడీ వేసిన పీటీ వారెంట్‌పై శుక్రవారం ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. పీటీ వారెంట్‌పై విచారణ జరిపిన ఏసీబీ న్యాయస్థానం తదుపరి విచారణను డిసెంబర్ 1కి వాయిదా వేసింది. కాగా.. ఇదే కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈనెల 30కి వాయిదా పడింది. ఈనెల 30 వరకు ఏపీ ఫైబర్ గ్రిడ్ కేస్ పీటీ వారెంట్‌పై ఎలాంటి అరెస్టులు చేయవద్దని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. అలాగే ఫైబర్ నెట్ కేసులో కొందరు నిందితుల ఆస్తుల అటాచ్‌మెంట్ కోరుతూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఏసీబీ కోర్టు ఈనెల 17కు వాయిదా వేసింది.

### విజయవాడ పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సొంగా సంజయ్ వర్మ

అమరావతి: విజయవాడ పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సొంగా సంజయ్ వర్మ (విజయవాడ తూర్పు నియోజకవర్గం)ను నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు తెలిపారు.

### బద్వేల్ టీడీపీ ఇన్‌చార్జిగా బొజ్జ రోషన్న

అమరావతి: కడప జిల్లా బద్వేలు(ఎస్సీ) నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా బొజ్జ రోషన్నను నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు తెలిపారు.

# రాజేష్‌ని బెదిరించిందెవరు?

### కుట్ర కోణం బయటపడాలన్న చింతకాయల విజయ్

అమరావతి: తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, యువగళం పాదయాత్ర సమన్వయకర్త కిలారు రాజేష్‌ని హైదరాబాద్‌లో దుండగులు వెంబడించడం వెనుక ఉన్న కుట్ర కోణం బయటపడాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ డిమాండ్ చేశారు. దుండగులు చెప్పిన వాళ్ళ నాయకుడు ఎవరు.. రాజేష్‌ని బెదిరించాలని ప్రయత్నాలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలని తీవ్రంగా ఖండిస్తున్నానని శుక్రవారం ఒకప్రకటనలో విజయ్ పేర్కొన్నారు. 2019 లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్, అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు, యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర, చింతమనేని ప్రభాకర్, ప్రభాకర్‌రెడ్డి, అమరనాథ్‌రెడ్డి,నల్లారి కిషోర్‌కుమార్ కుమార్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, కిలారు రాజేష్, ఇతర ముఖ్య నాయకులందరిపై తప్పుడు కేసులు



మోపుతున్నారు. తెలుగుదేశంలో కీలకంగా ఉన్న నేతలని నేరుగా ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక తాడేపల్లి ప్యాలెస్‌చేసే కుట్రల ఫలితమే ఈ వరుస కేసులు..4,5 ఏళ్లుగా కిలారు రాజేష్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. తప్పుడు కేసులు పెట్టి రాజేష్ అజ్ఞాతంలో ఉన్నారని నీలి మీడియాలో ఫేక్ ప్రచారాలు చేశారు. కానీ నేటికీ రాజేష్ పాత్రపై ఒక్క ఆధారం కూడా చూపించలేక పోయారు. నేడు ఇంకొక మెట్టు ముందుకు వెళ్లి రాజేష్, ఆయన కుటుంబసభ్యుల ప్రాణాలకు హాని తలపెట్టే పిరికి పంద చర్యలకు తెగబడుతున్నారు. ఇలాంటి పిరికి పంద చర్యలకి తెలుగుదేశంపార్టీ భయపడు తుందని అనుకోవడం హాస్యాస్పదం.ఎన్నిసార్లు కేసులు పెట్టినా, కుటుంబసభ్యులని ఇబ్బందులు పెట్టినా కిలారు రాజేష్ ఈ నియంత ప్రభుత్వంపై పోరాడుతూనే ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాడుతూనే ఉంటారు కూడా. పసుపు జెండా,పసుపు సైన్యం ఇందిరమ్మకే తొణకలేదు.. మీ తప్పుడు కేసులెంత. ఇప్పటికైనా ప్రభుత్వం ఇటువంటి పిరికి చర్యలకు, కక్ష సాధింపుకి స్వస్తి పలకకపోతే ఎన్నికలకి 5నెలలు కూడా సమయం లేదని గుర్తుచేస్తూ.. వీటికి తగ్గ ప్రతి చర్యలకి రానున్న రోజుల్లో సిద్ధంగా ఉండాలని వైసీపీ నాయకులను విజయ్ హెచ్చరించారు.



దళితులకు రిజర్వేషన్ పెంపు
దళితులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం కోసం
ఎస్.సి.లకు 14% నుండి15%
ఎస్.టి.లకు 4% నుండి 6%
రిజర్వేషన్ పెంచిన దళిత పక్షపాతి
అన్న ఎన్.టి.ఆర్.
- టి.డి.జనార్ధన్

మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ

కనీస మద్దతు ధర
మార్కెట్ ఒడిదుడుకులకు నష్టపోకుండా కనీస మద్దతు ధర
మొక్కజొన్నకు రూ.8,333-రూ.12,500
అపరాలు, పొద్దు తిరుగుడుకు రూ.6,250-రూ.10 వేలకు పెంచి
రైతన్నను ఆదుకున్నారు
మన చంద్రన్న
- టి.డి. జనార్ధన్

# టిడ్కో ఇళ్లు తాకట్టుపెట్టి తెచ్చిన రూ.10వేల కోట్లు ఎటు పోయాయి?

## జగన్‌రెడ్డిని నిలదీసిన బొండా ఉమామహేశ్వరరావు

- పేదలకు భూమి ఇచ్చే నెపంతో రూ.7వేల కోట్లు కొట్టేసిన జగన్ రెడ్డి
- జగనన్న కాలనీల నిర్మాణం ముసుగులో జరిగిన భారీ అవినీతిపై తక్షణమే విచారణ జరపాలి



అమరావతి: గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబునాయుడు పేదలకు శాశ్వతంగా ఒక ఆస్తిని ఇవ్వాలనే సదుద్దేశంతో వారి సొంతింటికలను నిజం చేస్తే, జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల అధికారంలో ఉండి వారి కలల్ని కలలుగానే ఉంచాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. టీడీపీ హయాంలో పేదలకోసం నిర్మించిన 3.13లక్షల టిడ్కో ఇళ్లను, జగన్‌రెడ్డి బ్యాంకుల్లో తనఖా పెట్టి అప్పులు తీసుకోవడం, అతని సిగ్గుమాలిన తనానికి నిదర్శనమన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లబ్ధిదారులైన పేదలకే తెలియకుండా 10 వేలకోట్ల రుణం తెచ్చిన జగన్‌రెడ్డి నిర్వాకంతో బ్యాంకులు లబ్ధిదారులపై పడ్డాయన్నారు. చాలా చోట్ల లబ్ధిదారుల్ని ఎన్‌పీఏ జాబితాలో చేర్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2014-19మధ్యన టీడీపీప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లు దాదాపు 90శాతం వరకు పూర్తయ్యాయి. కొన్నిచోట్ల మొత్తం నిర్మాణమే పూర్తయింది. అధికారంలోకి వచ్చాక ఆ ఇళ్లకు తన పార్టీ రంగులేసి తానే కట్టించినట్టుగా జగన్‌రెడ్డి ప్రచారం చేసుకున్నాడు. టీడీపీ ప్రభుత్వం గతంలో పేదలకోసం కట్టించిన ఇళ్లను వారికి ఇవ్వని జగన్‌రెడ్డి.. ఆ ఇళ్లను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి... లబ్ధిదారులకే తెలియకుండా రూ.10వేల కోట్ల రుణం తీసుకొచ్చాడు. రుణం పొందడం కోసం లబ్ధిదారులకు ఇళ్లు ఇస్తున్నామని.. వాటికి సంబంధించిన మిగిలిన చిన్నచిన్న పనులు పూర్తిచేయాల్సి ఉందని బ్యాంకులకు చెప్పి జగన్ ప్రభుత్వం రుణాలు పొందింది. అలా తీసుకున్న రుణాలకు ఈ ప్రభుత్వం రెండేళ్ల మారటోరియం అడిగింది. రెండేళ్లు దాటినా బ్యాంకుల్లో అప్పు తీసుకున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించలేదు. దాంతో బ్యాంకులు నేరుగా లబ్ధిదారులకే నోటీసులు పంపాయి. అంతటితో ఆగకుండా చివరకు ఇళ్ల లబ్ధిదారులకు మరే బ్యాంకులో రుణం పుట్టకుండా వారిని ఎన్.పీ.ఏ (నాన్ పెర్ఫార్మెన్స్ అకౌంట్స్) జాబితాలో చేర్చాయి. బ్యాంకుల నుంచి ఒత్తిడి రావడం.. ఇళ్లు వేలం వేస్తామని చెప్పడంతో రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. టిడ్కోఇళ్ల లబ్ధిదారులకు తెలియకుండా ఇళ్లు తాకట్టుపెట్టి తీసుకొచ్చిన రూ.10వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో ముఖ్యమంత్రి చెప్పాలి. బ్యాంకులు ఎన్‌పీఏలుగా ప్రకటించిన పేదల్ని తిరిగి రెగ్యులర్ స్టేటస్‌లో పెట్టేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. గత ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన ఇళ్లకు నేడు బ్యాంకు అధికారులు నోటిసులివ్వడం కూడా జగన్‌రెడ్డి అవినీతిలో భాగమనే చెప్పాలి. ఇళ్ల నిర్మాణం విషయంలోనే కాదు.. అనేక పథకాలతో ఏ ప్రభుత్వం, ఏ నాయకుడు తమకు మంచిచేశాడో... తమ బిడ్డల భవిష్యత్ గురించి ఆలోచించాడో ప్రజలు గ్రహించాలని బొండా ఉమా విజ్ఞప్తి చేశారు.

### ఓటీఎస్ పేరుతో ఎప్పుడో కేటాయించిన ఇళ్లకూ జగన్ డబ్బులు గుంజాడు

టీడీపీ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చి ఉంటే.. పేదల కోసం గతంలో నిర్మించిన 3.13లక్షల ఇళ్లకు తోడు రాష్ట్రంలోని ప్రతిపేదవాడి సొంతింటి కలను నెరవేర్చేది. నేడు బ్యాంకు అధికారులు.. పేదలపై పడి తీసుకున్న రుణం చెల్లించాలని అడిగే పరిస్థితి కూడా ఉండేది కాదు. గతంలో టీడీపీ ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇళ్లతో పాటు... అంతకు ముందు ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వాలు 15, 20 ఏళ్ల క్రితం పేదలకు ఇచ్చిన ఇళ్లపై కూడా జగన్‌రెడ్డి ప్రభుత్వం వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్ కింద ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసింది. అదో రకమైన దోపిడీ. ఆ దోపిడీపై ప్రతిపక్షాలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో సెంటుపట్టాల పేరుతో పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చి ఊళ్లకు ఊళ్లే నిర్మిస్తున్నట్టు జగన్ ప్రభుత్వం డబ్బాలు కొట్టుకుంది. చంద్రబాబు పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను వారికి కేటాయించకుండా.. 30 లక్షల ఇళ్లపట్టాలు పేదలకు పంచుతున్నట్టు నాటకాలడిన జగన్‌రెడ్డి అతని ప్రభుత్వం..పేదల ఇళ్ల పట్టాల ముసుగులో రూ.7వేల కోట్లు కొట్టేసింది. చాలీ చాలని ఇంటి జాగాలు.. నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో పేదలకు స్థలాలు ఇచ్చి.. వారిని ఉద్ధరించినట్టు జగన్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంది. జగనన్న కాలనీల ముసుగులో పేదలకు కేటాయించిన సెంటుపట్టాలు... తూతూమంత్రంగా జరుగుతున్న ఇళ్ల నిర్మాణం అంతా ఈ ప్రభుత్వ అవినీతిలో భాగంగా జరిగిందే.

రాష్ట్రంలో జరుగుతున్న జగనన్న కాలనీల నిర్మాణంపై తక్షణమే విచారణ జరిపించాలని, టీడీపీ ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిచి పోయిన టిడ్కో ఇళ్లను వెంటనే పూర్తిచేసి వెంటనే అర్హులకు కేటాయించాలని బొండా ఉమాడి మాండ్‌చేశారు. చివరకు నాలుగేళ్ల 8నెలల పాలనలో జగన్ రెడ్డి..అతని చేతగాని ప్రభుత్వం సాధించి ఘనత ఏమిటయ్యా అంటే పేదల ఇళ్లను వారికే తెలియకుండా తాకట్టు పెట్టి బ్యాంకుల్లో రుణాలు పొందడమని ఎద్దేవా చేశారు.

### సిగ్గులేకుండా ఏపీ నీడ్స్ జగన్ అని ప్రచారం చేసుకుంటున్నాడు

ప్రజలకే తెలియకుండా వారిని మోసగిస్తూ... రాష్ట్రాన్ని లూటీ చేసిన జగన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావడానికి ప్రభుత్వసొమ్ముతో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు.

జగన్ అతని ప్రభుత్వం ఏపీ నీడ్స్ జగన్ అంటుంటే.. ప్రజలంతా ముక్తకంఠంతో ఏపీ హేట్స్ జగన్ అంటున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రుల్ని మరలా రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలో చెప్పాలని ప్రజలే నిలదీస్తున్నారు. జగన్‌రెడ్డి అతని ప్రభుత్వం మాఫియాగా ఏర్పడి తమను దోచుకుందనే వాస్తవాన్ని.. నాలుగున్నరేళ్లలో అంతులేని అవినీతి జరిగిందనే నిజాన్ని ప్రజలు గ్రహించారు. ఎంతత్వరగా ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదామా అని ఏపీ ప్రజానీకం ఎదురు చూస్తోందని ఉమా అన్నారు.

---

### అంగన్ వాడీ సిబ్బంది సమస్యలు

# ప్రతిపక్ష ఎమ్మెల్సీతో చెప్పుకోవడం నేరమా?

**అధికారపార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం.. వాటికి ప్రజల్ని తరలించడం తప్పు కాదా: ఆచంట సునీత**

- ఏం తప్పు చేశారని కుప్పంలో 85 అంగన్ వాడీ సిబ్బందికి మెమోలు ఇచ్చి జీతాలు ఆపారు
- అన్యాయంగా ఇద్దర్ని ఎందుకు సస్పెండ్ చేశారో ముఖ్యమంత్రి చెప్పాలి
- వేధింపులు ఆపి, సస్పెండ్ చేసిన ఇద్దర్ని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి
- లేకుంటే వారి తరుపున టీడీపీ అంగన్ వాడీ విభాగం న్యాయస్థానాలను ఆశ్రయిస్తుంది
- ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్ దాటి ప్రజల్లోకి వస్తే అంగన్‌వాడీ కేంద్రాల దుస్థితి.. అక్కడి పిల్లల ఆకలి కేకలు కనిపిస్తాయి



అమరావతి: జగన్‌రెడ్డి చెప్పేదానికి,చేసేవాటికి ఎక్కడా పొంతన ఉండదని టీడీపీ అంగన్ వాడీ, డ్వాక్రా సాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత విమర్శించారు. ప్రజల ముందు కొచ్చిన ప్రతిసారి ఉత్తుత్తి ఉపన్యాసాలు ఇవ్వడం... నా ఎస్సీలు, నాఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు అని కపటప్రేమ ఒలకబోయడం తప్ప కనీసం పేద మహిళలు, చిన్నారుల కడుపు నింపే అంగన్ వాడీ కేంద్రాలను కూడా సమర్థవంతంగా నిర్వహించలేని చేతగాని ముఖ్యమంత్రిగా చరిత్రే సిగ్గుపడేలా పనిచేస్తున్నాడని ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ ఎమ్మెల్సీకి తమ సమస్యలు, ఇబ్బందులు చెప్పుకున్నందుకు కప్పంలో 85మంది అంగన్ వాడీ సిబ్బందికి మెమోలు ఇచ్చి జీతాలు ఆపారన్నారు. ఇద్దర్ని సస్పెండ్ చేశారన్నారు. అధికార వైసీపీ కార్యక్రమాలకు జనాన్ని తరలిస్తూ, వాటిల్లో అంగక్‌వాడీ సిబ్బంది పాల్గొంటున్నప్పుడు ప్రతిపక్ష ఎమ్మెల్సీతో మాట్లాడటమే తప్పయిందా అని ప్రశ్నించారు. కుప్పంలో వైసీపీ ఎమ్మెల్సీ భరత్ కార్యక్రమాల్లో పలుమార్లు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించడంలో.. పేదపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం సరఫరాచేయడంలో.. అంగన్ వాడీ సిబ్బంది సమస్యల పరిష్కారంలో జగన్మోహన్‌రెడ్డి విఫలమయ్యాడని విమర్శించారు. రాష్ట్రంలో అంగన్ వాడీ కేంద్రాల పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో చూస్తూనే ఉన్నాం. అంగన్ వాడీ కేంద్రాలకు సరఫరా చేసే బియ్యం, చిక్కీల్లో పురుగులు..ఖర్జూర ప్యాకెట్లలో పాము కళేబరాలు.. కాలపరిమితి ముగిసిన పాలప్యాకెట్ల సరఫరా ఘటనలు చూస్తూనే ఉన్నాం. వాస్తవంగా క్షేత్రస్థాయిలో జరిగే తప్పిదాలు, లోపాలను కూడా సరిచేయలేని అసమర్థ ముఖ్యమంత్రి ఊరికే ఉపన్యాసాల్లో ప్రజలపై ఎక్కడాలేని ప్రేమ చూపడం జగన్ రెడ్డి నయవంచన విద్యల్లో ఒకటనే చెప్పాలి. అంగన్ వాడీ కేంద్రాల్లో పేద పిల్లలు తినే ఆహారాన్ని జగన్ రెడ్డో.. ఆయన సతీమణి భారతి రెడ్డో ఒకసారి తింటే పిల్లలు ఎంత ఇబ్బంది పడుతున్నారో తెలుస్తుందని సునీత అన్నారు.

### అంగన్ వాడీ సిబ్బంది జీతాలు పెంచడానికి మాత్రం జగన్ రెడ్డికి మనసు రాదు

ఎన్నికలకు ముందు అంగన్‌వాడీ కేంద్రాలను బ్రహ్మాండంగా పునరుద్ధరిస్తానని.. ఆయా కేంద్రాల్లోని సిబ్బంది జీతభత్యాలు పెంచుతానని.. మహిళలు, పిల్లలకు మంచి నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తానని ఇలా జగన్ అనేక ప్రగల్భాలు పలికాడు. తీరా అధికారంలోకి వచ్చాక.. అంగన్ వాడీ కేంద్రాలను అనాథకేంద్రాలుగా గాలికి వదిలేశాడు. గతంలో జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ అంగన్ వాడీ సిబ్బంది 'ఛలో విజయవాడ' కార్యక్రమానికి పిలుపునిస్తే, వారిని పోలీసుల ఉక్కు పాదంతో దారుణంగా అణచివేశాడు. తన చుట్టూ 40మందికి పైగా సలహాదారుల్ని నియమించుకొని వేల కోట్ల విలువైన ప్యాలెస్‌లలో ఉంటూ రాజభోగాలు అనుభవిస్తున్న జగన్ రెడ్డికి..అంగన్ వాడీ సిబ్బందికి జీతాలు పెంచడానికి మాత్రం మనసు రాదు. అంగన్ వాడీ సిబ్బంది జీవితాలు విశాఖపట్నంలో రుషికొండపై జగన్ రెడ్డి నిర్మించు కుంటున్న భారీ భవనంలోని బాత్ టబ్ ఖరీదు కూడా చేయవా అని సునీత ప్రశ్నించారు.

---

## పోలీసుల వేధింపులు... దివ్యాంగుడు ఆత్మహత్యాయత్నం

**బాధితుడికి అండగా నిలిచిన నక్కా ఆనందబాబు**



బాపట్ల (చైతన్యరథం): బాపట్ల జిల్లా కోళ్లపాళ్లలెంకు చెందిన మేరుగ కిరణ్ కుమార్ అనే దివ్యాంగుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. పరారీలో ఉన్న తన తండ్రి కిశోర్ ఆచూకీ చెప్పాలంటూ.. కొల్లూరు ఎస్‌ఐ రాజ్యలక్ష్మి వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించాడు. బాధితుల వివరాల ప్రకారం చంద్రబాబు బెయిల్ మీద విడుదలైనప్పుడు నీల రామకృష్ణ, యశ్వంత్ అనే వ్యక్తుల మధ్య సామాజిక మాధ్యమాల పోస్టుల విషయంలో వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ సమయంలో తన తండ్రి కిశోర్ వారి మధ్య గొడవను సర్దిచెప్పే ప్రయత్నం చేశారని వెల్లడించాడు. ఆ తరువాత యశ్వంత్ అనే వ్యక్తి స్టేషన్లో ఫిర్యాదు చేయగా.. రామకృష్ణతో పాటు ఇతరులపై పోలీసులు కేసు నమోదు చేశారని కిరణ్ తెలిపాడు. ఈ విషయం తెలిసి తన తండ్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయారని కిరణ్ చెప్పాడు. ఈ నేపథ్యంలో కొల్లూరు ఎస్‌ఐ రాజ్యలక్ష్మి.. తనను స్టేషన్‌కు పిలిపించి తన తండ్రి కిశోర్ ఆచూకీ చెప్పాలని దౌర్జన్యానికి పాల్పడిందని బాధితుడు వాపోయాడు. ఆచూకీ చెప్పకపోతే కేసులు పెడతానని బెదిరించడమే కాకుండా తీవ్రంగా కొట్టారని కిరణ్ ఆరోపించాడు. పోలీసుల బెదిరింపులతో భయపడి.. తన కుమారుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడని కిరణ్ తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. కిరణ్ కుమార్ను అతని కుటుంబసభ్యులను టీడీపీ మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పరామర్శించి ధైర్యం చెప్పారు.

# జగనాసుర పాలనపై

# ఒక సామాన్యుని ఆవేదన

- **గొడ్డలితో కొడితే, గుట్టుగా గుండెపోటు వస్తుంది...!**
- **అక్రమ మద్యాన్ని, ఎలుకలు ఆబగా తాగేస్తాయి...!**
- **యువతకు ఉద్యోగాల కోసం శిక్షణ ఇప్పిస్తే, కక్షగా శిక్షలు కూడా పడతాయి...!**
- **కేసుల నుంచి రక్షణ కోసం రాష్ట్ర భవితను తాకట్టు పెట్టారు...!**
- **ఇలాంటి చిత్రాలు... విచిత్రాలు ఎన్నో... ఎన్నెన్నో...!**



తియ్యటి 'తేనె'నిచ్చే తేనెటీగలు, "ఇక్కడ" దేవుడి రథాల్ని ఎవరికీ తెలియకుండా తగలబెడతాయి...!

గోదాట్లో దొరికే ఇసుకను వేలకు-వేల ధరకు వేలం వేసి అక్రమంగా అమ్ముకోకుండా, ఉచితంగా ఇస్తే "ఇక్కడ" అనుచితంగా కేసులు కూడా మీద పడతాయి...!

"ఇక్కడ" ఎలుకలు ఏలినవారిని ఏమార్చి, విగ్రహాల్ని సైతం ఎలాంటి ఆధారాలు లేకుండా తినేస్తాయి...!

"ఇక్కడ" పిచ్చోళ్లు దేవాలయాలపై దాడులు చేసి, విగ్రహాలు కోనేర్లలో పడేస్తారు...!

కొత్తగా రాజధాని పెడతారని రైతులు పండేపొలాలను పక్కాగా ప్రేమతో రాసిస్తే, "ఇక్కడ" వారిపైనే రోజుకో సరికొత్త కేసుని పెడతారు...!

దళితులను సైతం దారుణంగా చంపి, డెడ్-బాడీలను కూడా "ఇక్కడ" డైరెక్ట్‌గా డోర్-డెలివరీ చేస్తారు...!

దవాఖానాల్లో జరుగుతున్న దారుణాల గురించి ధైర్యంగా చెబితే, "ఇక్కడ" దళిత డాక్టర్ ను సైతం దౌర్జన్యంగా పిచ్చివాడ్ని చేసి చంపేస్తారు...!

మీరెప్పుడూ జీవితంలో కనీ-వినీ ఎరుగని కొత్త-సరికొత్త- కొంగొత్త చీప్ లిక్కర్ పేర్లా - మద్యం బ్రాండ్లు "ఇక్కడ", కళ్ళు చెదిరిపోయే ఖరీదైన ధరల్లో చాలా కాస్ట్లీగా దొరుకుతాయి...!

బర్రెల పేరున కూడా బరా-బర్ "ఇక్కడ" దోచుకోకుండా వదలరు...! ఒక్క గేదెను కొని, యాభై గేదెలు కొన్నట్లు లెక్కల్లో చూపిస్తారు...!

ఆంధ్రుల జన్మహక్కుగా సాధించుకున్న వైజాగ్ "స్టీల్-ప్లాంట్" అయినా, కోస్తాలో ఉన్న పోర్టులూ-ఓడరేవులు ఎన్నైనా "ఇక్కడ" చాలా చవకగా-చులాగ్గా - అడ్డగోలుగా - అక్రమంగా అంగట్లో అమ్మేస్తారు...!

గవర్నమెంటు నిర్వాకంతో, గోతులు-గుంతలతో రాష్ట్రంలోని అన్ని రోడ్డులూ గత్తర-గత్తరపట్టి, మట్టి-మట్టిగా, కంకర కొట్టుకుపోయి గబ్బు పట్టిపోయినా, గూళ్ళు- కాళ్ళు - వేళ్ళు - చేతులూ - వెన్నెముకలూ విరిగినా - తలలు పగిలినా, "ఇక్కడ" అందరూ చాలా గుట్టుగా - గుంభనంగా బతికేస్తూ ఉంటారు...!

"ఇక్కడ" పన్నులు కట్టే ప్రజలంతా, పొట్ట చేతపట్టుకుని పిల్లా-పాపలతో, బతకనీకి పెళ్ళాలతో పొరుగు రాష్ట్రాలకు బయటకు పోతుంటే, పాలకులు-అధినాయకులు మాత్రం ప్రతీ రాష్ట్రంలోనూ రాజప్రాసాదాల్లాంటి పెద్ద - పేద్ద ప్యాలెస్‌లను ప్రత్యేకంగా కట్టించుకుంటుంటారు...!

కిందా-పైనా అన్ని కోర్టుల్లోనూ, కరప్షన్ కేసులు లెక్కలకు మిక్కిలిగా ఉన్నా, "ఇక్కడ" నాయకులు - అధినాయకులూ మాత్రం కండీషనల్ బెయిలుతో జైలు నుండి బయటకొచ్చి అన్ని అధికారాలు అడ్డంగా చలాయిస్తూ, అపోజిషన్లోని అందరిపై కూడా అడ్డగోలుగా-అడ్డదిడ్డంగా ఆక్రమ కేసులు బనాయిస్తారు...!

"ఇక్కడ" కోడి, గుడ్డును మాత్రమే పెట్టగలదు... కోడి, కోడిని ఎంతమాత్రం పెట్టలేదు...! అంటూ శెలవిచ్చారు ఓ మంత్రిగారు.

పనిచేసే యువకుల్నీ, పనిచేసే - చేయగలిగే శక్తి-సత్తా-సామర్థ్యం కలిగిన ఇతరుల్నీ కూడా "ఇక్కడ" ఓట్ల కోసం, పనికిమాలిన రాజకీయాల కోసం, అనుచితమైన ఉచిత పథకాలతో, సోమరిపోతులుగా తయారుచేస్తారు...!

జీతాలు... పెన్షన్లు... ప్రమోషన్లు... పోలవరం... ప్రాజెక్టులు... అభివృద్ధి... నీళ్ళు... నియామకాలు... కరెంటు... ప్రజలకు ఆవాసాలు... బాధితులకు పునరావాసాలు... ఇవన్నీ కూడా "ఇక్కడ" అన్నీ లేటే...! కేవలం, అవినీతిలోనూ... అలసత్వంలోనూ... అక్రమాలలోనూ, ఆశ్రిత పక్షపాతం లోనూ, అరాచకాలలోనూ, అప్పులు చేయడం లోనూ మాత్రమే ఫాస్ట్... ఫుల్ ఫాస్ట్... సూపర్ ఫాస్ట్...!

కరెంటుకు, నీటికి, డెవలప్మెంటుకు, ఉపాధికి, ఉద్యోగాలకు..."ఇక్కడ" అంతటా - అన్నింటికీ లోటే...! కేవలం రాజకీయనాయకులు - పార్టీలు ఫుల్లుగా పెంచి పోషిస్తున్న లోటన్నదే లేని కులతత్వానికి - కులగజ్జికి, మతతత్వానికి - మతపిచ్చికి తప్ప...!

నిరుద్యోగం వల్ల కలిగిన నిరాశ-నిస్పృహలతో, చీప్ లిక్కర్‌కు, గంజాయికి, మత్తుమందులకు బానిసలౌతున్న "ఇక్కడ" యువత, కలిగిస్తున్నారు తమ తల్లి తండ్రులకు తీరని ఆవేదన... అంతులేని క్షోభ...!

దివాలా తీసే పరిస్థితుల్లో, ఏ నెలకానెల కొత్త అప్పులు సరికొత్తగా చేస్తూ, ఉన్న ఆస్తులన్నీ తాకట్టులు పెట్టుకుంటూ, పీకల్లోతున నిండా అప్పుల్లో మునిగిపోయి ఉన్న ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితులలో కూడా, "ఇక్కడ" నెల నెలా శాలరీలు - సౌకర్యాలు - స్పెషల్ సర్వీసెస్ పేరున పన్నుల రూపంలో వసూలుచేసిన ప్రజాధనాన్ని కోట్లలో సమర్పించుకుంటూ తమ అస్మదీయులను, పార్టీ సేవకులను, భజనపరులనూ, భట్రాజ్, చెంచా బ్యాచ్ ను మాత్రం "ఇక్కడ" సలహాదారులుగా ప్రత్యేకంగా పోషించుకుంటుంటారు...!

పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు పక్కరాష్ట్రాలకూ, పొరుగు రాష్ట్రాలకూ కమీషన్ల - పర్సంటేజీల భయంతో పారిపోతున్నా, "ఇక్కడ" పొరబాటున కూడా ప్రభుత్వం మాత్రం ఎంతమాత్రం పరేషాన్ పడదు...!

కేంద్రం మెడలు వంచడం అంటే "ఇక్కడ" అర్థం... మనమే మన మెడల్నీ-వెన్నునీ కేంద్రం ముందు అడ్డంగా వంగి-వేలాడదీసుకోని సాగిలపడటం...! సాష్టాంగపడటం... వంగి-వంగి అంగప్రణామాలు చేసుకుంటూ బానిస బతుకులు బతకడం...!

వివిధ రంగాల్లో దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా అంతా ప్రగతిదిశగా, దిగ్విజయంగా పురోగమిస్తోంటే, దూసుకుపోతుంటే, "ఇక్కడ" మాత్రం సర్వరంగాల లోనూ, సకల విభాగాలలోనూ వెనుకబాటుతనమూ... తిరోగమనమే...! సర్వ భ్రష్టత్వమే...! కేవలం అసమర్థత, అవినీతి, అసహనం, ఆడంబరం, అడ్డగోలుతనం, అరాచకం, కక్షలు...'పగ'లు... ప్రతీకారాలలో మాత్రమే తిరుగులేని విజయాలు...! అసమాన, నిరుపమాన పురోగతి...!

ప్రజాక్షేమం కోసం చట్టాలు చేసే పవిత్రమైన చట్టసభల్లోనూ, ప్రజాసంక్షేమం కోసం శాసనాల సృష్టి చేసే పరమ-పావనమైన శాసనసభల్లోనూ, వెకిలి చేష్టలు... వికృత పోకడలు... మహిళల పట్ల జుగుప్సాకరమైన అసభ్య - అభ్యంతరకర వ్యాఖ్యలు... వృద్ధులనే కనికరం కూడా లేకుండా వెటకారం తో వేధించే కొందరు దిగజారిన సంస్కారహీన, నీచ- నికృష్ట, కీచక, రాక్షస రాజకీయ నాయకులు- వారిని చూసి వెకిలిగా - వంకరగా మురిసిపోయే అధినాయకులు, "ఇక్కడ" ఉన్నారు...!

ప్రజల రక్షణలో, శాంతి-భద్రతల పరిరక్షణలో, చట్టాల- న్యాయస్థానాల కనుసన్నలలో, నీతి - నిజాయితీలతో, ధర్మ సంస్థాపనకు పాటుపడవలసిన పవిత్రమైన "పోలీస్" అధికారుల్ని కూడా, తమ పార్టీల కోసం పని చేసే పాలేర్లుగా, పాలేగాళ్లలా, ఫ్యాక్షనిస్టుగా, తమ పనికిమాలిన స్వార్థం కోసం పని చేయించుకోవాలని ప్రయత్నించే నాయకులు - అధినాయకులు "ఇక్కడ" ఉన్నారు...!

కేవలం తమ వ్యక్తిగత స్వార్థం కోసం, విదేశాల్లో చదువుకుంటున్న తమ పిల్లలకోసం, వారి భవిష్యత్తు కోసం, పొరుగురాష్ట్రాలలో - విదేశాల్లో అక్రమంగా సంపాదించిన తమ డబ్బు, అడ్డగోలు ఆస్తులు, భూములు, స్థలాలు-పొలాలు-ప్యాలెస్ లు కాపాడుకోవడం కోసం, తమ సొంతరాష్ట్రాన్ని, కన్నతల్లి లాంటి జన్మభూమిని, సొంత రాష్ట్రప్రజల జీవితాల్నీ, వారి పిల్లల భవిష్యత్తునూ కూడా నిస్సిగ్గుగా - నిర్లజ్జగా తాకట్టు పెట్టే నీచ, నికృష్ట, రాక్షస, స్వార్థ, దరిద్ర, దివాళాకోరు, దారుణ, దిగజారుడు రాజకీయ నాయకులు- అధినాయకులు "ఇక్కడ" అధికారంలో ఉన్నారు...!

**మా రాష్ట్రంలో అంతే...!**

**మా రాష్ట్రంలో అయితే... అంతా,"అంతే"...!?**

..........................................

**పెన్మెత్స "రవి"ప్రకాష్ అశోకవర్మ**
**"శృంగవృక్షం" గ్రామం**
**భీమవరం, తాలుకా**
**పాలకోడేరు మండలం,**
**"పశ్చిమ"గోదావరి జిల్లా,**
**ఆంధ్రప్రదేశ్ - 534324.**

## కరువు మండలాలు ప్రకటించండి
## ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన టీడీపీ నేత బీటెక్ రవి

కడప (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం వెంటనే పులివెందుల నియోజకవర్గంలో ఉన్న మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి అన్నారు. శుక్రవారం నాడు పులివెందులలో ఉన్న టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... పులివెందుల నియోజకవర్గంలో సరైన వర్షపాతం నమోదు కాలేదు.వర్షాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుల పట్ల వైసీపీ నాయకులకు అధికారులకు చిత్తశుద్ధి లేదు. రైతులు ఇబ్బందుల్లో ఉంటే స్థానిక ఎంపీ అవినాష్‌రెడ్డి ఏం చేస్తున్నారు. పక్క జిల్లాలో కరువు మండలాలుగా ప్రకటించారు. కరువు మండలాలుగా ప్రకటిస్తే రైతులకు కొంతైనా న్యాయం జరుగుతుంది. ఉపాధి హామీ పథకంలో పని దినాలు పెరిగే అవకాశం ఉంటుంది. పులివెందుల నియోజకవర్గంలో పోలీసులు టీడీపీ కార్యకర్తలను రౌడీషీటర్ల మాదిరిగా వేధిస్తున్నారు. యాంటి సోషల్ ఎలిమెంట్స్ పేరుతో టీడీపీ కార్యకర్తలను మాత్రమే వేధిస్తున్నారు. పోలీసుల తీరు సరైంది కాదు అని బీటెక్ రవి పేర్కొన్నారు.



## రాష్ట్రంలో తాడేపల్లి రాజ్యాంగం
## ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన జేసీ ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం (చైతన్యరథం): జిల్లా ఎస్పీని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం కలిశారు. అనంతరం జేసీ మీడియాతో మాట్లాడుతూ.. దీపావళి శుభాకాంక్షలు తెలిపేందుకు మాత్రమే వచ్చానని చెప్పారు.

రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం లేదని... తాడేపల్లి రాజ్యాంగం ఉందని మండిపడ్డారు. నాపై పెట్టిన కేసులన్నీ పూర్తి కావాలంటే మూడు జన్మలు కావాలి. ఇప్పటికే నాకు 73 ఏళ్ల వయసు ఆ కేసులన్నీ ఎప్పటికీ క్లియర్ అవుతాయి. పుట్లూరు, యల్లనూరు మండలాల్లో భారీగా దొంగ ఓట్లు చేర్చారు.

ఆ రెండు మండలాలు తహసిల్దార్లు జాగ్రత్తగా వ్యవహరించాలి. మాకు ఈ ఎన్నికలు చాలా లైఫ్ అండ్ డెత్ లాంటివి. అందుకే చాలా సీరియస్‌గా తీసుకున్నాం.. ఎక్కడ ఏ తప్పిదం జరిగినా ఊరుకోం. ఎన్ని కేసులు వచ్చినా వెనక్కి తగ్గేది లేదు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఏ మాత్రం తమ పరిధిలో పనిచేయడం లేదని జేసీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# కాకాణి గోవర్ధన్ రెడ్డి జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలి: సోమిరెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): ప్రజా ప్రతినిధులపై కేసులు త్వరగా తేల్చాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలతో.. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని.. తెలుగుదేశం సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణిపై అరడజన్, సీఎం జగన్‌పై డజన్ కేసులున్నాయని.. సోమిరెడ్డి వివరించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో 3 వేల 779 ఎకరాలు అసైన్డ్ భూములు ఆక్రమించుకున్నారని సోమిరెడ్డి ఆరోపించారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని అన్నారు. మట్టి, ఇసుక, గ్రావెల్, మైన్స్ దోపిడీకి ముఖ్యమంత్రి జగన్.. కాకాణికి లైసెన్స్ ఇచ్చారన్నారు. ఇతర కేసుల విషయం ఎలా ఉన్నా సరే.. తన కేసుల్లో మాత్రం కాకాణి జైలుకి పోవడం తప్పదని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి కాకాణి మాటలు విని భూముల కుంభకోణంలో అయిదుగురు వైసీపీ నాయకులు జైలుకెళ్లారని.. అదేవిధంగా పలువురు అధికారులు సస్పెండ్ అయ్యారని



విమర్శించారు. కాకాణి దుర్మార్గానికి అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. ఓ వైపు వ్యవసాయ శాఖ, మరోవైపు సర్వేపల్లి నియోజకవర్గంలోని గ్రావెల్, బూడిద, మట్టి, ఇసుక, టోల్ గేట్లు, ఇంకోవైపు పొరుగు నియోజకవర్గాల్లోని క్వార్ట్జ్..ఇలా దేనినీ వదిలిపెట్టడం లేదు. జనం మీద పడి దోచుకోమని కాకాణికి సీఎం జగన్ రెడ్డి లైసెన్స్ ఇచ్చినట్టుంది. హెూల్ సేల్ దోపిడీ తాను సాగిస్తానని, రిటైల్ దోపిడీ మంత్రులు, ఎమ్మెల్యేలు సాగించాలని జిల్లాలను అప్పగించినట్టున్నారు. వేల కోట్లు అక్రమంగా ఆర్జించిన కాకాణి గోవర్ధన్ రెడ్డి మిగిలిన కేసులను ఎలా మేనేజ్ చేసుకుంటాడో తెలియదు కానీ నేను పెట్టిన కేసులో మాత్రం శిక్షపడకుండా తప్పించుకోలేడు. నా కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులున్నాయని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన కేసులో ఆయన పాపం పండబోతోంది. సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం త్వరగా విచారణ జరిగి ఈ కేసులో ఆయనకు శిక్ష ఖాయం..త్వరలోనే జైలుకు వెళ్లడానికి ఆయన సిద్ధంగా ఉండాలన్నారు.

# టీడీపీ మేనిఫెస్టోతో వైసీపీ నాయకులకు వణుకు మొదలైంది: బొండా ఉమా

**- వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన కలిసి పనిచేస్తుంది**

**- తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటం ఖాయం**

విజయవాడ చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ గత మహానాడులో ఆరు పథకాలను మేనిఫెస్టోలో ప్రకటించిందని, అప్పటి నుండి వైసీపీ నాయకుల వెన్నులో వణుకు మొదలైందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం కార్యాలయం నందు సెంట్రల్ నియోజకవర్గ ఐటీడీపీ, సోషల్ మీడియా, సాంకేతిక విభాగం సభ్యులతో "భవిష్యత్తు గ్యారంటీ" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గత మహానాడులో ఆరు పథకాలను మేనిఫెస్టోలో ప్రకటించిన తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి రైతుకు ఏటా 20వేల ఆర్థిక సహాయం వంటి పథకాలను ప్రజలకు చేరువయ్యేలా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్స్‌ను ఇంటింటికీ పంపిణీ చేస్తుండటం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ జనసేన ఎన్నికలలో కలిసి పనిచేస్తామని ప్రకటించిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సంతకాలతో కూడిన షూరిటీ బాండ్లను రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీ క్యాడర్, జనసేన పార్టీ క్యాడర్ ద్వారా ఇచ్చి ప్రజలు ఏ పథకానికి అర్హులో వారి వివరాలను డిజిటల్‌గా, బాండ్ రూపంలో నమోదు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి కూడా బాబు షూరిటీ భవిష్యత్తు గారెంటీ బాండ్లను ఇస్తున్నామని తెలుగుదేశం జనసేన పార్టీలు అధికారంలోకి ఇచ్చిన వెంటనే అర్హులైన వారిని గుర్తించి ఈ పథకాలను అమల్లో తెస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఐటీడీపీ, సోషల్ మీడియా, సాంకేతిక విభాగం సభ్యులతో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ నూతన బాండ్లను ఆవిష్కరించారు.



తాము ప్రజల్లోకి భవిష్యత్తు గ్యారంటీ పథకంలో భాగంగా వెళ్ళినప్పుడు ప్రజలందరూ నీరాజనాలు పలుకుతున్నారని తమకు ఎదురొచ్చి హారతులతో స్వాగతం పలుకుతున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుంది అనటానికి ఇదే నిదర్శనం అని తెలిపారు. ఒక్క ఛాన్స్ అని అధికారం లోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఏ పేద బడుగు వర్గాల ప్రజలయితే తనను ఆదరించారో మొదటిదెబ్బ వాళ్ళకే కొట్టారని. శుక్రవారం వారందరూ ఆగ్రహంతో రగిలిపోతున్నారని తెలుగుదేశం జనసేన ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు పరిపాలన ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారని తెలిపారు.

సెంట్రల్ నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం నుండి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ రెండో విడత కార్యక్రమం ప్రారంభమవుతుందని సెంట్రల్ నియోజకవర్గ ప్రజలు బాండ్లో తమ పేర్లు నమోదు చేసుకొని మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడుకి మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జులు ఘంటా కృష్ణమోహన్, దాసరి కనకారావు, గార్లపాటి విజయ్ కుమార్, పరుచూరి ప్రసాద్,లబ్బా వైకుంఠం, దాసరి దుర్గారావు, మాచర్ల గోపి, అమర్నాథ్ గౌడ్, జైపాల్, వింజమూరు సతీష్, బుగత రవితేజ, సత్య, గొసియా తదితరులు పాల్గొన్నారు.



రాయదుర్గం నియోజకవర్గంలో టి వీరాపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు, రాయదుర్గం మండల కన్వీనర్ MRF హనుమంత్, టి గంగాధర శెట్టి, పి గంగప్ప,మాజీ సర్పంచ్ సుంకన్న, బి.గంగాధర, కాటా వెంకటేశులు, గిరిధర్ నాయుడు, వీరేష్, సోము ,హేమ్లు నాయక్, సిద్ధప్ప మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధి చంద్రబాబుతో సాధ్యం



రామకుప్పం చైతన్యరథం: రాష్ట్రంలో మహిళా అభివృద్ధి, ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఒక చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని తెలుగు మహిళ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం రామకుప్పం మండలం తెలుగు మహిళ సమావేశం రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి కుప్పం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును కుప్పం నియోజకవర్గం నుండి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపొందించడానికి మహిళలు ముఖ్య భూమిక పోషించాలని రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటూ తమ మాన ప్రాణ రక్షణ కోసం నానావస్తలు పడుతున్నారని పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు మహిళా పక్షపాతి అని ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించాలని చంద్రబాబు మహిళల కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసి ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు పద్మమ్మ మాజీ ఎంపీటీసీ అలివేలు మంగమ్మ జిల్లా నాయకురాలు సుగుణమ్మ కుప్పం ప్రధాన కార్యదర్శి స్వాతి రాణమ్మ తిరుపతమ్మ అరుణ నవహీరా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

# జన్మభూమికి సేవ చేయడమే లక్ష్యంగా తానా





విజయవాడ చైతన్యరథం: జన్మభూమికి సేవ చేయడమే లక్ష్యంగా తానా పనిచేస్తుందని తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు పేర్కొన్నారు. శుక్ర వారం సాయంత్రం గురునానక్ రోడ్డులోని ఎన్.ఎ.సి కళ్యాణమండపంలో తానా సభ్యులు పుట్టగుంట సురేష్ సహకారంతో కాట్రగడ్డ నరసింహారావు జ్ఞాపకార్థం 50 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 50 మంది రజక సోద రులకు ఇస్త్రీ పెట్టెలను పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నేతృ త్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తానా అధ్యక్షులు నిరంజన్ శృంగ వరపు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఛైర్మ ర్సన్ గద్దె అనురాధ పర్యవేక్షణ చేశారు. మహిళలందరికీ దీపావళి పండుగ సందర్భంగా గద్దె రామమోహన్ సొంత నిధులతో చీరలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు మాట్లాడుతూ తాను ఎంతో మంది రాజకీయ నాయకులను చూసానని వారంతా కూడా రాజకీయాలలోకి వచ్చిన తరువాత సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. కాని తాను చదువుకునే రోజుల్లో నుంచే గద్దె రామమోహన్ సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని సేవ ద్వారా రాజకీయాలలోకి వచ్చిన వ్యక్తి గద్దె రామమోహన్ అన్నారు. అనాటి నుంచి కూడా ఈ నాటి వరకు ఆయన నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు ఉపాధి మార్గాలు, చదువుకునే వారికి, వైద్య ఖర్చులు సొంత నిధులు అందిస్తూ ఉన్నారన్నారు. ఆయన సేవలకు అనుగుణంగా ఆయన నేతృత్వంలో తమ తానా తరుపున ఇటువంటి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు.

ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు ఉపాధి మార్గాలు చూపించేందుకు అనేక కార్యక్రమాలు చేస్తున్న తానా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తానా సభ్యులు పుట్టగుంట సురేష్ సహకారంతో తూర్పు నియోకవర్గంలో ఎంతో మందికి కుట్టు మిషన్లు, ఇస్త్రీలు పెట్టెలు ఇచ్చి వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. చంద్రబాబు పాలనలో యువతను ఐటి ఉద్యోగులుగా తీర్చిదిద్దితే జగన్ పాలనలో యువతను గంజాయికి బానిసలుగా చేసి వారి జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు.

జిల్లాపరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ తాను వారు ఒక స్వచ్ఛంధ సేవ సంస్థగా ఇరు తెలుగురాష్ట్రాల్లో ఎంతో మందికి ఉపాధి మార్గాలు చూపుతున్నారని, అలాగే వైద్య శిబిరాలు నిర్వహించి పేదల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారన్నారు. తాను సేవలు మరుపరానివని, జన్మభూమి రుణం తీర్చుకుంటున్న తానా వారికి గద్దె అనురాధ అభినందనలు తెలిపారు. చంద్రబాబు పాలనలో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలను ఆర్థికంగా నిలబెడితే జగన్. పాలనలో మహిళలకు రక్షణ కరువైందని, వేలాది మంది మహిళలు కనిపించకుండా మిస్ అయినట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతుందన్నారు. చంద్రబాబు యువతలో స్కిల్ డెవలప్ చేస్తే జగన్ స్కిల్స్ కిల్ చేసి మత్తు పదార్థాలకు బానిసలుగా చేశారన్నారు. వీటన్నింటిని ప్రజలంతా గ్రహించి రానున్న రోజుల్లో పిల్లల భవిష్యత్తు కోసం మంచి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

**ముఖ్యగమనిక**

తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది పేర్కొన్న ఫోన్‌నెంబర్‌కు వాట్సాప్, లేదా ఈ-మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఫోన్ నెంబర్ +91 9618727040, ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

# ఆంధ్రప్రదేశ్‌లో అసలు ఎన్నికల సంఘం వున్నదా ?

రాష్ట్రంలో దొంగ ఓట్ల అరాచకం చూస్తుంటే అసలు ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సంఘం అనేది వున్నదా అన్న అనుమానం కలుగుతుంది అందరిలో,ఎన్నికల సంఘం అనేది వుంటే దొంగ ఓట్లను ఉక్కు పాదంతో అణచి వేసే అధికారం ఎన్నికల సంఘానికే వుంది.కానీ ఎన్నికల సంఘం వుండి కూడా ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు అయిన ఓటుపై వేటు వేస్తున్న వారిని ఉపేక్షించడం ఏమిటి? ఎన్నికల పవిత్రతను కంటికి రెప్పలా కాపాడాల్సిన ఎన్నికల సంఘమే బెల్లం కొట్టిన రాయిలా వుండటం ఏమిటి? ప్రతి రోజు తన ఓటు జాబితాలో వున్నదో లేదో అని ఓటరు చూసుకోవాల్సిన దుస్తితి ఏర్పడింది. దొంగల పాలనలో చివరికి ఓటుకు కూడా కాపాలా కాచుకోవాల్సిన పరిస్తితి కల్పించారు. ప్రజాస్వామ్యాన్ని ఓడించి అయినా సరే తాను గెలిచి తీరాలనుకునే ఒకటో నెంబర్ దొంగ జగన్ రెడ్డి కుట్రలు నెగ్గితే ప్రజాకాంక్షలు ఏమి కావాలి? 324వ రాజ్యాంగ అధికరణ ప్రకారం పార్లమెంటు,శాసన సభ ఎన్నికల కోసం ఓటర్ల జాబితాను పవిత్రంగా, నిష్టగా తయారు చెయ్యాల్సిన భాధ్యత ఎన్నికల సంఘానిదే. కానీ ఆంధ్రప్రదేశ్ ఓటర్ల జాబితా లో అక్కమాలు, తప్పుల తడకలు చూస్తుంటే అసలు రాష్ట్రంలో ఎన్నికల సంఘం వున్నదా అన్న అనుమానం వస్తుంది. విధి నిర్వహణలో అన్ని స్వతంత్ర అధికారాలు వున్నప్పటికి ఎలెక్షన్ కమిషన్ కటినంగా వ్యవహరించక పోవడం ప్రజల దౌర్భాగ్యం. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు తమ అడుగులకు మడుగులోత్తే అధికారులను ఉపయోగించుకొని అధికార పార్టీ వైసీపీ తయారు చేసిన ఏపీ ఓటర్ల జాబితాలో పాపాల పర్వాలేన్నో బయట పడుతున్నాయి. వాటి వెనుక వున్న సూత్రదారులను బొనెక్కించడంలో ఎన్నికల సంఘం చేతకానితనం బయట పడింది. దొంగ ఓట్లతో జరగ బోయే జనస్వామ్య విద్వంసానికి ఎవరు భాధ్యత వహించాలి? ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ సాను భూతి పరుల ఓట్లను కబళించే దొంగ రాజకీయం రాజ్యామెలుతుంది. రానున్న ఎన్నికల్లో ప్రజా తీర్పు తనకు అనుకూలంగా మార్చేసేందుకు కంకణం కట్టుకున్నట్లు కనపడుతున్న జగన్ రెడ్డి దొంగ ఓట్ల అరాచకాన్ని నిలువరించడానికి ఎన్నికల సంఘం తీసుకొన్న చర్యలు శూన్యం. రాష్ట్రంలో లక్షల సంఖ్యంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తూ వైసిపి సానుభూతి పరుల ఓట్లను నమోదు చేయిస్తున్న కుట్రలు విచ్చల విడిగా సాగుతున్నాయి.అధికార పార్టీ వైసీపీ అడ్డదారిలో గెలుపొందాలనే ఉద్దేశంతో ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు అధికంగా చేర్పిస్తూ, ప్రతిపక్షాల ఓట్లను తొలగించే కుతంత్రాలు నిర్లజ్జగా సాగిస్తున్నది. వైసిపికి అనుకూలంగా వుండే ఓట్లను మాత్రం తొలగించడం లేదు. జనస్వామ్య తులాభారంలో ప్రతి ఒక్కఓటు తులసి దళమే అని చెప్పాలి. అర్హుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం,అడ్డగోలుగా ఓటర్ల జాబితాలో జొరబడిన దొంగఓట్లను తొలగించడం ఎన్నికల సంఘం బాధ్యత.కానీ అందులో ఎన్నికల సంఘం దారుణ వైఫల్యం పస్పుటమవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితాలో తప్పుల తడకలు బయట పడుతున్నా ఎన్నికల సంఘానిది ప్రేక్షక పాత్రే. ఓటర్ల జాబితాలో తమ వాళ్ళ పేర్లు ఉంచి ప్రతిపక్ష తెలుగుదేశం వారి ఓట్లు తీసి పారేసి దొంగ ఓట్లను గంపల కొద్దీ జాబితాలోకి ఎక్కిస్తే చాలని, జనాభిప్రాయంతో సంభందం లేకుండా ఎన్నికల్లో గెలిచి గద్దెనెక్కవచ్చు తర్వాత జన ఖజానా భోంచెయ్యవచ్చని జగన్ కుట్ర. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించి తెలుగుదేశం అభిమానులు, ప్రజల దృష్టి మళ్లించి అధికారులను అడ్డుపెట్టుకొని తెలుగుదేశం పార్టీ అభిమానుల ఓట్లు తొలగించేందుకు కుట్ర పన్నింది వైసీపీ. చంద్రబాబు అరెస్టు అయిన వారం రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా 2.45 లక్షల ఫారం 7 దరఖాస్తులు, 1.20 లక్షల కొత్త ఓటర్ల దరఖాస్తులు చేయించడం ఇందుకు నిదర్శనం అని చెప్పాలి.

ఎన్నికల సంఘం కళ్ళుండి చూడగలిగితే ఓటర్ల జాబితా లో ఎన్నెన్నో అక్రమాలు. ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకొన్న వారి పేర్లు మాత్రం జాబితాలో వుండవు.స్థానికంగా వుండని,శాశ్వతంగా వలస వెళ్ళిన వారి పేర్లు మాత్రం జాబితాలో వుంటాయి. వైసీపీ నాయకుల ఇళ్ల చిరునామాలతో పదుల సంఖ్యలో ఓట్లు నమోదు అయి వున్నా వాటిని తొలగించే సాహసం ఏ అధికారి చెయ్యరు. పొరుగు రాష్ట్రం ఒడిసా వారికి సైతం ఇక్కడి జాబితాలో పేరు వుండటం విశేషం. అసలు వారెవరో ఎవరికి తెలియక పోయినా వారి పేర్లు జాబితాలో ఎక్కించారు. వందకు పది నుంచి పదిహేను దొంగ ఒట్లే. 2024 ఎన్నికల ముసాయిదా జాబితా తప్పులతడకగా రూపొందించడం ఎన్నికల సంఘం వైపల్యానికి నిదర్శనం. దాదాపు 10 నుంచి 15 ఏళ్ల మధ్య చనిపోయిన వారి పేర్లు కూడా ఓటర్ల మసాయిదా జాబితాలో వుండటంపై ప్రతిపక్ష పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. తాజా ముసాయిదా జాబితా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 4,02,21,450 మంది ఓటర్లు ఉన్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్‌కుమార్ మీనా ఇటీవల ప్రకటించారు. వివిధ రాజకీయ పక్షాల అభ్యంతరాల మేరకు ఇప్పటివరకు 10లక్షల బోగస్ ఓటర్లను తొలగించినట్లు మీనా మీడియాకు వెల్లడించారు. బోగస్ ఓటర్ల ఏరివేత ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, డిసెంబర్ 9 వరకు ఎవరైనా తమ అభ్యంతరాల్ని తెలియ జేయవచ్చని ఎన్నికల అధికారి ప్రకటించడంతో ఆ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు వరద వెల్లువెత్తింది. రాష్ట్ర ఎన్నికల సంఘం అధ్వర్యంలో ఈ మధ్య రాష్ట్ర వ్యాప్తంగా బూత్ లెవెల్ అధికారులు బీఎల్ఓలు నియోజకవర్గాల్లో ముసాయిదా జాబితాను విడుదల చేశారు. అందులో చనిపోయిన వారి పేర్లు, బయట ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన వారి పేర్లు ఉండటంతో పాటు అర్హుల ఓట్లు గల్లంతవడం, ఒక వ్యక్తికి రెండేసి చోట్ల ఓట్లు ఉండటం వంటి తప్పులు బయట పడ్డాయి. లేని ఓట్లను చేర్చేందుకు ఫామ్-6, చనిపోయిన వారి పేర్లను తొలగింపుకు ఫామ్-7, ఓట్ల చిరునామా మార్పుల కోసం ఫామ్-8 ఆధారంగా ఆయా జాబితాలను సరిచేయాల్సి ఉంది. అవన్నీ చేయకుండా, రాజకీయ పార్టీలు, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల్ని పరిశీలించ కుండా హడావుడిగా బీఎల్ఓలు జాబితాను ప్రదర్శించిన తీరు అభ్యంతరకరంగా మారింది. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఈ తరహా సంఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. ఇక్కడే చెట్టుకు కూడా ఓటు హక్కు కల్పించిన ఘనత వైసీపీ నాయకులదే. చట్ట బద్ధమైన ప్రక్రియకు సమాధి కడుతూ రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో వాలంటీర్లే మార్పులు, చేర్పులు చేస్తున్నారు. వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా వుండాలన్న ఎన్నికల సంఘం ఆదేశాలు మట్టి కొట్టుకు పోయ్యాయి. జగన్ రెడ్డి ఏడాదికి రూ.1500 కోట్లు ప్రజాధనాన్ని వెచ్చించి గౌరవవేతనాలు ఇస్తూ వాలంటీర్లను పోషిస్తున్నది ఇటువంటి దొంగ పనులు చేయించుకోవడానికే. సంభందిత వ్యక్తి వాదనలు వినకుండా ఎవరి ఓటును తొలగించరాదని కేరళ హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే బోగస్ ఓట్ల వంటి వాటిని ఉక్కు పాదంతో అణచి వేయాలని గతంలో న్యాయస్థానం ఆదేశించింది. ముందస్తు నోటీసులు పంపించి వాటికి ఆయా వ్యక్తులు ఇచ్చే సమాదానాలను పరిశీలించిన తరువాతనే ఓట్ల తొలగింపుపై యంత్రాంగం నిర్ణయం తీసుకోవాలి.కానీ జగన్ వానర సేన వాలంటీర్లు మాత్రం తెలుగుదేశం సానుభూతి పరుల ఓట్లను అడ్డంగా తొలగించి వేస్తున్నారు. తాజాగా వెలువడిన ముసాయిదాలో బయట బాగోతాలు కొన్ని మాత్రమే,బయటకు రాని దొంగ ఓట్ల బాగోతాలు కోకొల్లలు వున్నాయి.

ఉదాహరణకి తిరుపతి, చంద్రగిరి తదితర నియోజకవర్గాల్లో స్థానికంగా ఓట్లు లేని వారికీ చోటు కల్పించడం దారుణం. రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యతను ఎన్నికల సంఘం సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంది. ఓటర్ల జాబితా ముసాయిదా ప్రదర్శించే సమయంలో బీఎల్ఓలు అందుబాటులో లేకపోవడం భాధ్యతా రాహిత్యం.విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఓటర్లను జాబితాను బీఎల్ఓలు ప్రదర్శించి, ఆయా కేంద్రాల్లో వారు అందుబాటులో లేకుండా తప్పుకున్నట్లు సమాచారం. దీంతో ఓటర్ల అభ్యంతరాలను ఆలకించే వారు లేకపోవడంతో వారంతా ఆవేదన చెందారు. ఒక వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నప్పటికీ తొలగించకుండా ఉంచినట్లు సమాచారం. ఓటర్ల డోర్ నంబర్లు తప్పుల తడకగా ఉన్నాయి. మొత్తం ఓటర్ల జాబితా చూస్తే గందరగోళంగా మారినట్లు స్థానిక నేతల పేర్కొంటున్నారు. 10 నుంచి 15 సంవత్సరాలకుపైగా చనిపోయిన వారి పేర్లు జాబితాలో ఉండటం దారుణం. బీఎల్ఓలు డోర్ నంబర్లతో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా జాబితాను రూపొందించడంతోనే ఈ దుస్థితి నెలకొంది. చాలా ప్రాంతాల్లో ఓటర్లకు స్థానికంగా దగ్గర్లోని పోలింగ్ కేంద్రం కాకుండా దూర ప్రాంతంలోని పోలింగ్ కేంద్రానికి మార్చారు.దీనివల్ల ఎన్నికల సమయంలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వెళ్లకుండా చెయ్యడానికి,చాలా మంది ఓటు వేసేందుకు దూరమయ్యే పరిస్థితి తెచ్చారు. దీని తెర వెనుక అధికార పార్టీ వైసీపీ నేతలు ఉన్నారని స్పష్టంగా అర్థం అవుతుంది. ఈ తప్పుల తడక ఓటర్ల జాబితాను తక్షణమే సరిదిద్దాల్సిన భాధ్యత ఎన్నికల సంఘంపై వుంది. బోగస్ ఓట్లపై చర్యలు చేపట్టాలని అనేక సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించలేదని సమాచారం. ఓటర్ల మసాయిదా జాబితాలో స్థానికంగా లేని వారికి పెద్దఎత్తున చోటు కల్పించారని,ఉదాహరణకి ఒక్క తిరుపతి నియోజకవర్గంలోనే 38వేల మంది ఓటర్లు ఆయా చిరునామాల్లో లేకుండా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లు గుర్తించి నట్లు సమాచారం. వారందరి పేర్లు ఓటర్ల జాబితాలో ఉండటం దారుణం. వారందరూ స్థానికంగా లేకపోయినా, జాబితాలోకి పేర్లు ఎలా వచ్చాయనే దానిపై బీఎల్ఓలు వద్ద సమాదానం లేదు. అట్లాగే చంద్రగిరి నియోజకవర్గంలోనూ ఇదే తరహా ఓటర్లు 12,074 మంది లేకపోయినా ఓటర్ల పేర్లను జాబితాలో కొనసాగించడం ఏమిటి? నరసరావు పేటలో ఒక పోలింగ్ కేంద్ర పరిధిలో నకిలీ ఇంటి నెంబర్లతో 62 ఓట్లు వున్నట్లు సమాచారం.నిర్మాణంలో వున్న భవనం నంబరుకు ఉప సంఖ్యలు కేటాయించి నివాస గృహాలు వున్నట్లు నమోదు చేశారు. గతంలోనూ విశాఖపట్నం, మచిలీపట్నం, అనంతపురం తదితర ప్రాంతాల్లో దొంగ ఓట్ల వ్యవహారం తెరపైకి వచ్చింది. దీనిపై ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. కావునా ఇప్పటికైనా రాష్ట్ర ఎన్నికల సంఘం స్పందించి ఓటర్ల ముసాయిదా జాబితాలోని తప్పులను సవరించి, సరైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. ఎన్నికల సంఘానికి వెన్నుముక లేకపోతే, అధికార పక్షం ముందు సాగిల పడితే ప్రజాస్వామ్యానికి ఇక అర్థమేముంటుంది?ఎన్నికల సంఘాన్ని తోలు బొమ్మని చేసి అధికార పక్షం వైసీపీ సాగిస్తున్న దొంగ ఓట్ల దందాకు అడ్డుకట్ట వేయాలిసిన భాధ్యత ఎన్నికల సంఘంపై వుంది.ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు అయిన ఓటుపై వేటు వేస్తున్న వారిని ఉపేక్షించడం సమర్థనీయం కాదు. దొంగ ఓట్ల పై చర్యలు చేపట్టి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సంఘం వుందని నిరూపించుకోవాల్సి వుంది.

## నాపై పెట్టిన కేసులన్నీ పూర్తి కావాలంటే
## మూడు జన్మలు కావాలి : జెసి ప్రభాకర్‌రెడ్డి



అనంతపురం: తనపై పెట్టిన కేసులన్నీ పూర్తి కావాలంటే మూడు జన్మలు కావాలంటూ తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనంతపురం జిల్లా ఎస్పీని కలిసిన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దీపావళి శుభాకాంక్షలు తెలిపేందుకు మాత్రమే వచ్చానని చెప్పారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం లేదు.. తాడేపల్లి రాజ్యాంగం ఉందంటూ విమర్శలు గుప్పించారు. ఇక, తన పెట్టిన కేసులన్నీ పూర్తి కావాలంటే మూడు జన్మలు కావాలి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పటికే తనకు 73 ఏళ్ల వయసు.. ఆ కేసులన్నీ ఎప్పటికీ క్లియర్ అవుతాయి? అని ప్రశ్నించారు. మరోవైపు.. పుట్లూరు, యల్లనూరు మండలాల్లో భారీగా దొంగ ఓట్లు చేర్పిస్తున్నారని, ఆ రెండు మండలాలు తహశీల్దార్‌లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. తమకు ఈ ఎన్నికలు లైఫ్ అండ్ డెత్ సమస్య లాంటివి అని అన్నారు. అందుకే చాలా సీరియస్ గా తీసుకున్నామని, ఎక్కడ ఏ తప్పిదం జరిగినా ఊరుకోబోమని హెచ్చరించారు. ఎన్ని కేసులు వచ్చినా వెనక్కు తగ్గేది లేదన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఏమాత్రం పోలీసు పరిధిలో పనిచేయడం లేదని ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు.

## జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు సిద్ధం

- వరుపుల సత్యప్రభ -



ప్రత్తిపాడు చైతన్యరథం: రాష్ట్రంలో కొనసాగుతున్న జగన్మోహన్రెడ్డి అరాచక పాలనపై సత్యప్రభ విరుచుకు పడ్డారు. ప్రత్తిపాడుల నియోజవర్గం టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్యప్రభ రాజా మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చి దాదాపు 55 నెలలు కావస్తుందని సాధించింది మాత్రం ఏం లేదని అన్నారు. మరో 5 నెలలు తర్వాత ఈ ప్రభుత్వం గద్దె దిగబోతుందని జోస్యం చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ జగన్ అనే నియంత తన తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్నారు అన్ని మండిపడ్డారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కరువై నిరంతరం ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారన్నారు. పెట్రోల్ లీటర్ ధర 70 రూపాయలు చేరడానికి దాదాపు వంద సంవత్సరాలు పట్టింది కానీ అదే లీటర్ పెట్రోల్ ధర 4 సంవత్సరాలలో 110కి చేరిందని విమర్శించారు. ఇంటి పన్ను,భూమి పన్ను, వంటి అనేక పన్నులు విపరీతముగా పెంచారని, జగన్ పాలనలో చివరికి చెత్త మీద కూడా పన్ను వేసే పరిస్థితి ఉంది అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొదిరెడ్డి గోపి, యాళ్ల జగదీష్,కొమ్ముల కన్నబాబు, వెన్నా శివ,మంతెన వెంకట రమణ,సూర్నీడి సురేష్ కుమార్, కీర్తి సుభాష్, యర్రాబత్తుల గోవిందు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాక్షస పాలన

# అంతం చెయ్యటానికే టీడీపీ, జనసేన పొత్తు !

**- మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు**



మలికిపురం (చైతన్యరథం): రాష్ట్రంలో రాక్షస పాలన అంతం చేయడానికి టిడిపి జనసేన పొత్తు అని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు అన్నారు క్లస్టర్ ఐదు, శంకరగుప్తం, అడవిపాలెం యూనిట్ 19 నందు యూనిట్ ఇంచార్జి దొడ్డా సుబ్బారావు ఇంటి వద్ద జరిగిన ప్రజా వేదిక సమావేశంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహన్ రావులు పాల్గొన్నారు. రాష్ట్రంలో అరాచకం పెరిగిపోయిందని రాక్షస పాలనకు అంతులేకుండా పోయిందని అన్ని సామాజిక వర్గాలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయి అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల తో పాటు అగ్రవర్ణాల పేదలకు కూడా కార్పొరేష న్ నిధులు ఇచ్చి ఆయా సామాజిక వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, ఆర్థికంగా ముందుకు నడిపిస్తే ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ లతో పాటు అగ్రవర్ణాల పేదల కు కేటాయించవలసిన నిధులు కేటాయించకుండా వారిని ఆర్థికంగా వెనకబాటు తనానికి గురిచేసిందని అన్నారు. మరి ముఖ్యంగా రాష్ట్రంలో నిరుద్యోగ యువకులను మోసం చేసిందని ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాల్లో ఆటలాడు కుందని రాష్ట్రంలో యువకులను గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు బానిసలను చేసి యువ తను మత్తులో ముంచుతుందని, వారి ఆరోగ్యాన్ని సర్వనాశనం చేస్తుందని, వాళ్ళ భవిష్యత్తులను నాశనం చేస్తుందని, వారి కుటుంబాలను సర్వ నాశనం చేస్తుందని మాజీ మంత్రి గొల్లపల్లి అన్నారు. ఎప్పుడు ప్రశాంతంగా ఉండే కోనసీమలో ప్రాంతంలో సైతం గంజాయి కేసులు అనేకం నమోదు కావడం దీనికి తార్కానమని గొల్లపల్లి అన్నారు. ఇటువంటి దుర్మార్గమైనటు వంటి దౌర్భాగ్యమైనటువంటి ప్రభుత్వం చరిత్రలో ఎప్పుడు చూడలేదని ఇటువంటి అసమర్థ ముఖ్యమంత్రిని శాశ్వతంగా రాజకీయాల నుంచి పారద్రోలాలని గొల్లపల్లి అన్నారు. ఇదే ప్రభుత్వం మరలా అధికారంలోకి వస్తే రాష్ట్రం విడిచి ప్రజలందరూ వలస పోయే ప్రమాదం ఉందని గొల్లపల్లి అన్నారు. ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమం లో మంగెన భూదేవి, సర్పంచ్ రాపాక ఆనంద్ కుమార్, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, చెల్లింగి సత్యనారాయణ, అడబాల సాయి బాబా, గెడ్డం సింహ, చాగంటి స్వామి, పిండి సత్యనారాయణ, అల్లూరి మోహన్ రాజు, కడలి కిషోర్, ఆచంట మాణిక్యం, దూది శంకర్ కుమార్, గుబ్బల నూకలు, గుబ్బల రామారావు, కటికరెడ్డి సత్యనారాయణ, మట్టా రాంబాబు, నల్లి దాసు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకులాల్లో భవనాల నిర్మాణానికి నిధుల మంజూరుకై ఎంపీ కేశినేనికి వినతి

**- గిరిజన సంఘం నాయకులు**

ఏ కొండూరు (చైతన్యరథం) : ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం చైతన్య నగర్ నందు ఉన్న ఆశ్రమ పాఠశాల ఉద్యోగులకు నివాస వసతి గృహాలు (క్వార్టర్స్ ) నిర్మాణానికి 3 కోట్ల 22 లక్షల రూపాయలు మరియు విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామం నందు ఉన్న గిరిజన బాలికల ప్రతిభ జూనియర్ కాలేజీ లో అదనపు తరగతుల భవనం నిర్మాణానికి 60 లక్షల రూపాయలు, కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ నుండి కేంద్ర మంత్రివర్యులతో మాట్లాడి రూ 3.82 కోట్లు మంజూరు అయ్యేటట్టు కృషి చేయాలని విజయవాడ పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేని భవన్ నందు ఎంపీ కేశినేని నానిని కలిసి వినతి పత్రాన్ని గిరిజన నాయకులు అందచేశారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బి.గోపి రాజు, బి.భీమా నాయక్ , బి.ఫీక్లా నాయక్, తిరుపతిరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## వై ఏపీ నీడ్స్ జగన్ కాదు ఏపీ హేట్స్ జగన్




**- కార్యకర్తల కేసులపై న్యాయపోరాటం : బండారు సత్యానందరావు**

**కొత్తపేట (చైతన్యరథం):** వై ఏపీ నీడ్స్ జగన్ కాదని ఏపీ హేట్స్ జగన్ అని ప్రజలంతా అంటున్నారని కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్,మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో సత్యానందరావు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ జగన్ పాలనలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని వాళ్ళందరికీ అండగా వుంటూ వారి తరుపున న్యాయ పోరాటం చేసేందుకు నారా లోకేష్ ప్రత్యేక చర్యలు చేపట్టారని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలపై పెట్టిన కేసుల వివరాలు రాష్ట్ర పార్టీ సేకరించి వారి కోసం న్యాయపోరాటం చేయడానికి సిద్దంగా వున్నామని తెలిపారు.కొత్తపేట నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలపై పెట్టిన కేసుల వివరాలు కూడా పంపిస్తున్నామని అన్నారు.కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని అన్నారు.జగన్ ప్రభుత్వంలో అవినీతిపై ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టారని తెలిపారు. ఇళ్ల స్థలాల మెరక పేరుతో దోపిడీని,ఇసుక దోపిడీని ప్రశ్నించడమే నేరమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధిక ధరలు,పన్నులతో ప్రజలను దోచుకోవడమే తప్ప వైసీపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అన్నారు. గత స్థానిక ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టేందుకు ఇళ్ళ స్థలాల పేరుతో మోసం చేసి ఓట్లు డ్రమా ఆడారని అన్నారు.ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరలా ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నామని జాకెట్టు ముక్కలతో కొత్తపేట నియోజకవర్గంలొ కొత్త డ్రామాతో ఓటర్ల ప్రలోభాలకు తెరలేపారని అన్నారు.ఎన్ని ప్రలోభాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల బాబ్జి, యల్లమిల్లి జగన్మోహన్, వాసంశెట్టి సత్యనారాయణ, దాట్ల రాకేష్ వర్మ, పల్లి యేసు, చీకరమిల్లి లవరాజు, శ్రీను రాజు, పితాని శంకరం. తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి బద్దేపూడి సుధీర్ తెలుగుదేశంలో చేరిక

**- సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన పోలంరెడ్డి దినేష్‌రెడ్డి**



**తుమ్మగుంట (చైతన్యరథం) :** విడవలూరు మండలం చౌకుచర్ల గ్రామం తుమ్మగుంట అరుంధతియ వాడ నుంచి వైకాపా నాయకుడు బద్దిపూడి సుదీర్ తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వైసీపీలో దళితులకు జరుగు తున్న అన్యాయాన్ని చూసి తట్టుకోలేక కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలం రెడ్డి దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరానని సుధీర్ అన్నారు. కోవూరు నియోజకవర్గ ఇంచార్జీ పోలంరెడ్డి దినేష్ రెడ్డి వారికి సాదరంగా ఆహ్వానం పలికారు. దినేష్‌రెడ్డి మాట్లాడుతూ మార్పు మొదలైందని అనేక దళిత కుటుంబాల్లో జరిగిన అన్యాయాన్ని గుర్తించి వైకాపా పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి ప్రయాణం చేస్తున్నారని పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి తెలిపారు.

## పేక మేడల్లా కూలుతున్న జగనన్న ఇళ్లు - మాలేపాటి

**కావలి (చైతన్యరథం):** రెండు రోజుల క్రితం కావలిలో కురిసిన చిరుజల్లులకే జగనన్న ఇళ్లు పేక మేడల్లా కూలిపోతున్నాయని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ధ్వజమెత్తారు. సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర మరియు తెలుగుదేశం పార్టీ పట్టణ, రూరల్ మండల నాయకులు వందలాది సంఖ్యలో జగనన్న కాలనీలను సందర్శించడం జరిగింది. ఇళ్ల నిర్మాణ నాణ్యతను చూసి అవాక్కైన పార్టీ శ్రేణులు జగనన్న ఇళ్ల నిర్మాణంలో జరుగుతున్న "అంతులేని అవినీతి"పై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. జగనన్న ఇళ్లు కాదు పిచ్చుక గూళ్ళ ని, అవినీతి సీఎం డౌన్ డౌన్, నిర్మాణ పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలి అంటూ నినాదాలు చేశారు. నాసిరకం రాయి, కల్తీ ఇసుక, నాసిరకం సిమెంటు, వాడకంతో ఇళ్ల నిర్మాణం జరుగుతున్నట్లుగా గుర్తించి, ఇంత నాసిరకంగా నిర్మాణం చేస్తున్న ఇళ్లను పేదలకు ఎలా ఇస్తారని, చిరుజల్లులకే కూలిపోతుంటే ఒక మాదిరి గాలివానకు మొత్తం ఇల్లు నేలమట్టమవుతాయని, ఈ నాసిరకపు ఇళ్లల్లో నివసించబోయే పేదలకు ప్రాణాల దక్కుతాయా అని ఆవేదన వ్యక్తం చేశారు. పిచ్చుక గూళ్ళు, కాకుల గూళ్ళు అయినా గట్టిగా ఉంటాయేమో కానీ జగనన్న ఇల్లు మాత్రం పిట్టల గూళ్ళు కంటే అన్యాయంగా ఉన్నాయని అన్నారు. ఇల్లు కాదు ఊర్లు నిర్మిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న శాసనసభ్యులు



ఆచరణలో పేదలకు మృత్యు గృహాలను నిర్మిస్తున్నారని ఎద్దేవా చేశారు. పేదలకు ఇల్లు నిర్మిస్తున్నామని పేరుమీద అంతులేని అవినీతికి తెరతీసారని అన్నారు. వారి లక్ష్యం పేదలకు ఇల్లు కాదని ఆ డబ్బును అప్పనంగా దిగమింగడమే అసలు లక్ష్యం అని ఈ ఇళ్ల నిర్మాణాన్ని చూస్తే అర్థమవుతుందని అన్నారు. ఈ ఇళ్ల నిర్మాణం చూస్తే పేదల పట్ల ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని అన్నారు. జగనన్న ఇళ్ల లబ్ధిదారులు తక్షణమే తమ ఇళ్ళను పరిశీలించి నాణ్యత గురించి ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కూలుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణంపై, నాణ్యత ప్రమాణాలపై, అవినీతిపై, జగనన్న లేఅవుట్ పేరుతో జరిగిన అక్రమ గ్రావెల్ పై విచారణ జరిపించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## తెలుగుదేశం పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న మద్దతు

**- బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు**

**- స్వాగతం పలుకుతున్న పట్టణ ప్రజలు..**

**కందుకూరు (చైతన్యరథం):** 13వ వార్డు బండపాలెం, బ్రహ్మంగారి గుడి ప్రాంతాల్లో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటికి ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీకి రోజురోజుకు మద్దతు పెరుగుతున్నదని టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. వైసీపీ పరిపాలనలో ఎదురవుతున్న ఇబ్బందులు, తాము పడుతున్న కష్టాలను నాగేశ్వరావు కి చెప్పుకొని మహిళలు బాధపడ్డారు. ఉదయం 6 గంటల నుంచే వార్డులో తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకుంటూ వారి సమస్యలను ఓపిగ్గా విన్నారు. పింఛన్లు, రెవెన్యూ సమస్యలు, రోడ్లు, సైడు కాలవలు, పారిశుద్ధ్యం, సొంతిల్లు, నివేసన స్థలాలు తదితర సమస్యలను నాగేశ్వరావుకి మహిళలు విన్నవించారు. అలాగే వైసీపీ పాలనలో ధరలు, చార్జీలు పెరగడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం, పెచ్చుమీరిన దోపిడీ, అభివృద్ధి లేకపోవడాన్ని నాగేశ్వరరావు వద్ద స్థానికులు ప్రస్తావించారు. కష్టాలన్నీ త్వరలోనే తీరిపోయి మంచిరోజులు వస్తాయని ధైర్యం చెబుతూ భరోసా ఇచ్చారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, యువగళం నిది, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రైతులకు ఆర్థిక సహాయం, బీసీలకు రక్షణ చట్టం పథకాలను నాగేశ్వరావు వివరించారు. అందరి బాధలు తొలగిపోవాలన్నా, రాష్ట్రానికి మంచి జరగాలన్నా, చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిందేనని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అందరూ టీడీపీకి మద్దతు పలకాలని, దుర్మార్గపు జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని పిలుపునిస్తూ కరపత్రాలు పంచారు.



# టిడ్కో ఇళ్ల పథకాన్ని గాలికొదిలేసిన జగన్ సర్కార్

**- మండిపడ్డ గుంటూరు నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్**



**గుంటూరు (చైతన్యరథం):** పేదల సొంత ఇంటి కల జగన్‌రెడ్డి ప్రభుత్వం కలగానే మిగిల్చిందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ ఆరోపించారు. శుక్రవారం అర్బన్ పార్టీ కార్యాల యంలో ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ... నాలుగేళ్లలో జగన్ రెడ్డి ఒక ఇల్లు కట్టలేదని, పేదలకు ఇళ్లు నిర్మించలేని జగన్‌కు మాత్రం ప్రతి ఊరులో ఒక ప్యాలెస్ ఉండాలా అని ప్రశ్నించారు. పేదల ఇళ్ల నిర్మాణాలను జగన్‌రెడ్డి గాలికి వదిలేశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తయిన టిడ్కో ఇళ్లను పేదలకు ఇవ్వకుండా, సగంలో ఉన్న ఇళ్ల పనులు నిలిపివేసిందన్నారు. నాలుగేళ్ల క్రితం ఇళ్లు ఇచ్చి ఉంటే పేదోళ్ల బతుకులు బాగు పడేవని, ప్రస్తుతం వారు ఒకవైపు అద్దెలు కట్టుకోలేక, మరోవైపు బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలకు వడ్డీలు చెల్లించలేక సతమత మవుతున్నారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పేదల కోసం నిర్మించిన ఇళ్లను జగన్‌రెడ్డి ప్రభుత్వం శిథిలావస్థకు తీసుకొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పేదలకు ఇచ్చే ఇళ్ల పేరిట జగన్‌రెడ్డి ప్రభుత్వం వేలకోట్లు అవినీతి చేశారని ఆరోపించారు. తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ హయాంలో 90 శాతం వరకు పూర్తయిన టిట్కో ఇల్లను జగన్‌రెడ్డి నిర్వీర్యం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. అర్హులైన ఏ ఒక్కరికి కూడా జగన్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని పేర్కొన్నారు. పేదోళ్ల బతుకులు బాగు చేయడానికి చంద్రబాబు ఎంతో ఆశయంతో ప్రతిపాదించిన 'టిడ్కో ఇళ్ల' పథకం గాలికొదిలేశారని ప్రభాకర్ ధ్వజమెత్తారు.

# జగన్ పాలనలో ఒక్కొక్కరిపై 8 లక్షల పైనే పన్ను భారం

**- నిత్యావసర ధరలు పెంపు, పన్నులు, చార్జీలు, అప్పుల బాదుడుతో 52 నెలల కాలంలో మోపిన భారం**

**- మీడియా సమావేశంలో జ్యోతుల నెహ్రూ**




**జగ్గంపేట (చైతన్యరథం) :** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ రెడ్డి ఈ 52 నెలల పరిపాలనలో ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాధలతో ఒక్కొక్క కుటుంబంపై 8,25,549 భారం మోపడని దీనిపై ఈ ముఖ్యమంత్రి జగన్ సమాధానం చెప్పాలని జ్యోతుల నెహ్రూ డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీల ద్వారా 57 వేల కోట్లు, ప్రజలపై భారం మోపాలని ఆయన కరెంటు కోతలు తప్పడం లేదని తన బినామీలకు రెండు లక్షల కోట్ల విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి స్మార్ట్ మీటర్లు, విద్యుత్ పరికరాలు కొనుగోలు 15 వేల కోట్లు కమిషన్ తాడేపల్లి ప్యాలెస్ కు చేరలేదా అని ప్రశ్నించారు.

నాసిరకం మద్యం పోసి 35 లక్షల మందిని రోగాల బారిన పడేసాడని అందులో 30 వేల మంది ప్రాణాలు పోవడం వల్ల వారి భార్యలు మాంగల్యాలు మంట కలిపాడని మద్యం కమిషన్ లోనే ఒక లక్ష కోట్లు తాడేపల్లి ప్యాలస్ కు చేరలేద అని ప్రశ్నించారు. ఉచిత ఇసుక విధానం రద్దుచేసి నాలుగు రెట్ల ఇసుక రేట్లు పెంచి భవన నిర్మాణ రంగాన్ని కుప్ప కూల్చి 125 వృత్తుల వారిని భవన నిర్మాణరంగా వ్యాపారిని దెబ్బతీశాడని 30 లక్షల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయేలా చేశారని దీనిపై జగన్ పై సమాధానం చెప్పాలన్నారు. నవరత్నాల పేరుతో నవ మోసాలు చేస్తూ అమ్మ వడికి ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలను చదివించడానికి 15000 ఇస్తానని 13000 ఇస్తూ మోసం చేశాడని అన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సబ్ ప్లాన్ నిధులు ఒక లక్ష 14 వేల కోట్లు దారి మళ్ళించారని అనేక స్కీములు రద్దు చేశాడని దీనిపై సమాధానం చెప్పాలన్నారు. అన్నా క్యాంటీన్, పసుపు కుంకుమ, నిరుద్యోగ భృతి, పండుగ కానుకలు, లాంటి 120 సంక్షేమ పథకాలు రద్దు చేసిన ఘనత జగన్ రెడ్డికే చెందు తుందన్నారు. ఈ రాష్ట్రంలో 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కబ్జా చేశారని విశాఖలోనే 40,000 కోట్ల భూములు ఈ వైసీపీ నాయకులు దోచుకున్నారని అన్నారు.

స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలకు 10 శాతం రిజర్వేషన్ కోత కోసి 16,800 రాజ్యాంగబద్ధ పదవులను వీరికి దూరం చేశాడని కాపులకు ఈ బీసీ అయిదు శాతం రిజర్వేషన్ రద్దు చేశారని విదేశీ విద్య విధానాన్ని నీరు కార్చాడని రంజాన్ తోఫా రద్దు చేశారని అన్నారు. నాకు 25 ఎంపీలు ఇవ్వండి ప్రత్యేక హోదా సాధిస్తానని చెప్పి ఈరోజు రెండు సభల్లో 37 మంది ఎంపీలతో ఏమి చేస్తున్నావని ప్రశ్నించారు. రాష్ట్రానికి రెండు కళ్ళు అయిన అమరావతి పోలవారాన్ని పాడు చేశారని ఈరోజు రాష్ట్రం కరువు కోరల్లో చిక్కుకోవడానికి ప్రధాన కారణం అయ్యారని నెహ్రూ అన్నారు. స్థానిక శాసనసభ్యుడు దగ్గరనుంచి మంత్రులు, ముఖ్య మంత్రి ఈ రాష్ట్రాన్ని అన్ని విధాల దోచుకుని సర్వ నాశనం చేశారని 30 సంవత్సరాల వెనక్కి తీసుకు వెళ్లారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, దాపర్తి సీతారా మయ్య, వేములకొండ జోగారావు, సాంబత్తుల చంద్రశేఖర్, బద్ది సురేష్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 'నేను ఉన్నాను - నేను విన్నాను' అని చెప్పడం తప్పు.. జగన్ చేసిందేమిటీ..?

**- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్**



**విజయవాడ (చైతన్యరథం) :** ప్రపంచంలో ఎనిమిదవ వింత ఏమన్నావున్నదంటే జగన్‌నేనని.. 'నేను ఉన్నాను–నేను విన్నాను' అని చెప్పడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 నుండి 2023 మధ్య కాలంలో రంగులు మార్చడం, పేర్లు మార్పు, అధిక ధరలు, క్రొత్త పన్నుల భారం, పరిశ్రమలను తరమడం, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడమే జగన్ రెడ్డి సాగించిన విప్లవాత్మక పాలన. పంచాయతీల సొమ్మును దారి మళ్లించి, సర్పంచుల చెక్ పవర్ తొలగించి కనీస అవసరాలైన రహదారుల మరమ్మత్తులు, వీధి దీపాలు, పారిశుధ్య సమస్యలు కూడా తీర్చుకోలేని పరిస్థితుల్లో గ్రామాలను నిలబెట్టటమే గ్రామ స్వరాజ్యమా అని గన్నే ప్రశ్నించారు.

మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి మద్యం పై ఆదాయాన్ని పాతికేళ్లకు తాకట్టు పెట్టిన జగన్ మోహన్ రెడ్డి మాట తప్పడం – మడమ తిప్పడం గురించి మాట్లాడం హాస్యాస్పదం. ఫించన్ 3వేలు, సిపిఎస్ రద్దు, సన్న బియ్యం, ప్రతి బిడ్డకు అమ్మ ఒడి ఇలా ఇచ్చిన ప్రతి హామీ పై మాట తప్పిన జగన్ 98శాతం హామీలు నెరవేర్చానని అవే అబద్ధాలు చెబుతున్నాడని ఆయన ఆరోపించారు. పరదాలు, కంచెలు ఉంటే గాని ప్యాలెస్ దాటి బయటకు రాలేని జగన్ ఎప్పుడు ప్రజల బాధలు విన్నాడు.. సొంత ఎమ్మెల్యేలనే కలవని జగన్ నేను ఉన్నాను – విన్నాను అని చెప్పడం ప్రపంచంలో ఎనిమిదో వింత. దేశంలోనే సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్, రాష్ట్ర విభజన కష్టాలు ఉన్నా, వృద్ధుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెండు వందల ఫించన్ ను రెండువేలకు పెంచిన మానవతావాది చంద్ర బాబు, సంక్షేమ పథకాలు తానే మొదలు పెట్టానని చెప్పడం జగన్ అపరిపక్వతకు నిదర్శనం. సామాజిక కార్పొరేషన్లకు నియమించిన చైర్మన్లు కు కూర్చోవడానికి ఆఫీసులు, కుర్చీలే ఇవ్వని జగన్మోహన్ రెడ్డి ఇంకా సామాజిక వర్గాలకు ఏం న్యాయం చేశాడు, ఎన్ని స్వయం ఉపాధి రుణాలు ఇచ్చాడు, ఎన్ని విదేశీ విద్యా పథకాలు ఇచ్చారు, బలహీన వర్గాల ఆడబిడ్డలకు ఎన్ని పెళ్లి కానుకలు ఇచ్చాడు? దోచుకున్న ఆస్తులను కాపాడుకోవడానికి, వ్యవస్థలను ప్రభావితం చేసి కేసులను నుంచి తప్పించుకోవడానికే జగన్మోహన్ రెడ్డికి అధికారం కావాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పులతో అధోగతి పాలు చేసి, సామాన్యులకు ఉపాధి లేకుండా చేసిన ఈ ప్రజాకంతక పాలకుడిని రాబోయే ఎన్నికల్లో తరిమి తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# గ్రామాల్లో పరిటాల శ్రీరామ్‌కు అపూర్వ ఆదరణ



**- భవిష్యత్ గ్యారెంటీ పేరుతో జనంలోకి శ్రీరామ్**

**- టీడీపీ మ్యానిఫెస్టోపై ఎటు చూసినా హర్షం వ్యక్తమవుతోంది**

**- రానున్న ఎన్నికల్లో వైసీపీ పతనం ఖాయం**

**- ధర్మవరంలో టీడీపీ జెండా ఎగురవేస్తామన్న శ్రీరామ్**

**ధర్మవరం (చైతన్యరథం):** నియోజకవర్గంలో భవిష్యత్ కు గ్యారెంటీ పేరుతో గ్రామాలకు వెళ్తున్న పరిటాల శ్రీరామ్ ఘన స్వాగతం లభిస్తోంది. టీడీపీ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు కూడా శ్రీరామ్ వెంట నడుస్తున్నారు. తాజాగా శుక్రవారం రోజు ధర్మవరం రూరల్ మండలం బిల్వంపల్లి, నేలకోట తాండా, నేలకోట, బుడ్డారెడ్డిపల్లి, ఏలుక్కుంట్ల, తనకంటి వారిపల్లి తదితర గ్రామాల్లో భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని గ్రామాల్లోనూ శ్రీరామ్ కు మంచి స్పందన కనిపించింది. భారీ ఊరేగింపులతో గ్రామాల్లోకి స్వాగతించారు. స్థానికంగా ఉన్న నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్తూ ఇటీవల టీడీపీ ప్రకటించిన మ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. మ్యానిఫెస్టోలోని ఆరు పథకాల గురించి వివరిస్తూ ముగించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, నిరుద్యోగు,బీసీలు ఇలా అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పథకాలు ప్రవేశపెట్టినట్టు చెప్పారు. మ్యానిఫెస్టోలోని ప్రతి పథకాన్ని తాము కచ్చితంగా అమలు చేస్తామన్నారు. వైసీపీ లాగా హామీలు ఇచ్చి.. అందులో కోతలు విధించి.. పార్టీల కోసం చూడటం ఉండదన్నారు. పైగా ఏ ఇంట్లో ఎంతమందికి పథకాలు అందిస్తున్నాం.. ఎంత లబ్ధి చేకూరుతుందన్నది ముందే చెబుతున్నామన్నారు. ప్రజలు ఈ విషయాల్ని గమనించాలన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయో గ్రామాల్లో ఉన్న వారికే తెలుస్తుందన్నారు. ప్రజలు నమ్మి కొందర్ని సర్పంచులను చేసుకుంటే వారికి నిధులు రాకుండా చేస్తున్నారన్నారు. ఈ ఆవేదన వైసీపీ సర్పంచులకు కూడా ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో అభివృద్ధికి ప్రధాన్యత నిస్తామన్నారు. మరోవైపు ధర్మవరంలో ఎమ్మెల్యే ఆయన అనుచరులు దౌర్జన్యాలు భూ ఆక్రమణలపై ప్రతి ఒక్కరూ ఆగ్రహం ఉన్నారన్నారు. అలాగే చంద్రబాబుపై అక్రమ కేసులు అరెస్టులు చేశారన్న ఆగ్రహం అన్ని చోట్లా కనిపిస్తోందన్నారు. ఆయనకు బెయిల్ కూడా రాకుండా వ్యవస్థలను మ్యానేజ్ చేస్తున్న తీరును సామాన్యులు సైతం అర్థం చేసుకుంటున్నారన్నారు. కచ్చితంగా ఈ సారి ధర్మవరంలో టీడీపీ జెండా ఎగరడం.. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని శ్రీరామ్ అన్నారు.

# కురుపాం నియోజకవర్గంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

**- పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జి తోయక జగదీశ్వరి**



**కురుపాం (చైతన్యరథం):** నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలము, కన్నపుదోరవలస గ్రామంలో బాబు ష్యురిటీ– భవిష్యత్తు గ్యారెంటీ” కార్యక్రమం కురుపాం నియోజకవర్గ ఇంచార్జి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ప్రజలు జగదీశ్వరి సాలువాలు కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు,అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ , ఎంపీపీ బొంగు సురేష్, కురుపాం నియోజకవర్గ కాపు సంగ అధ్యక్షులు లంక గోపాలం, రాష్ట్ర బీసీ సేల్ అదికార ప్రతినిది మర్రపు పురుషోత్తం నాయుడు, నియోజకవర్గ వెలమసంగ అధ్యక్షులు రెడ్డి బలరాం స్వామి నాయుడు, క్లస్టర్ 6 జోగి బుజింగ రావు , గ్రామ పంచాయితి పెద్దలు బంటు రామారావు, బంటు సతీష్, బంటు లోకనాదం, బొట్ట సత్యంనారాయన, బొంగు వెంకటనాయుడు, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, లచ్చిపతుల తాతబాబు, మరడ శ్రీనివాస రావు,ఎల్ సుదర్శన్ రావు, శీవ్వాల తవ్విటినాయుడు, తెలుగుదేశం పార్టీ, జనసెన పార్టీ నాయకులు,కార్యకర్తలు , కుటుంబ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వై ఏపీ నీడ్స్ జగన్ కాదు..

# తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి

- దొంగ ఓట్ల మంత్రి రజిని మళ్లీ అడ్డదారిలో గెలవాలని చూస్తున్నారు
- 2.30 లక్షల ఉద్యోగాలపై మాట తప్పిన ముఖ్యమంత్రి
- సర్వేలో 12 వేల దొంగ ఓట్లు బయటపడ్డాయని వెల్లడి
- మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట (చైతన్యరథం):** వైసీపీ వై ఏపీ నీడ్స్ జగన్ అంటుంటే ఏపీ హేట్స్ జగన్ అనేది రాష్ట్ర ప్రజల కోరికగా ఉందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రత్తిపాటి మీడియాతో మాటా్లడారు. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో 52 నెలల పాలనలో ఒక్కో కుటుంబంపై రూ.8,25,549 అదనపు భారం మోపారని విమర్శించారు. రూ.57 వేల కోట్ల విద్యుత్ ఛార్జీలభారం వేశారని, బినామీలకు రూ.2.2 లక్షల కోట్ల విద్యుత్ కాంట్రాక్టులు కట్టబెట్టారని ఆరోపించారు. స్మార్ట్ మీటర్లు, విద్యుత్ పరికరాల కొనుగోళ్లలో తాడేపల్లి ప్యాలెస్ రూ.15 వేల కోట్ల కమీషన్ కొట్టేసిందని విమర్శించారు. భూములు, ఇసుక, మద్యం, గనులు, డ్రగ్స్, గంజాయి, ఎర్రచందనం దోపిడీల రూపంలో జగన్ కుటుంబం రూ.3.5 లక్షల కోట్లు కొల్లగొట్టిందని ఆరోపించారు. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మందిని రోగాల బారిన పడేశారని, 30 వేలమంది ప్రాణాలు పోవడానికి కారణమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆరోగ్య విపత్తును కప్పెట్టుకునేందుకు ఆరోగ్యసురక్ష డ్రామాను తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. పేదల పక్షపాతి అని చెప్పుకుంటూ.. అన్న క్యాంటీన్ , పసుపు-కుంకుమ, నిరుద్యోగ భృతి, పండుగ కానుకల్లాంటి 120 సంక్షేమ పథకాలు రద్దు చేశారని ఆక్షేపించారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పారని.. ప్రత్యేకహోదాను గాలికి వదిలేశారని ఎద్దేవా చేశారు. 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కాజేస్తున్నారని.. ధాన్యం సేకరణ తగ్గించేశారని.. పంటలకు మద్దతు ధర లేక రైతులు రూ.51,700 కోట్లు నష్టపోయారని మండిపడ్డారు. రాష్ట్రానికి 2 కళ్లు అయిన అమరావతి, పోలవరాన్ని పొడిచేశారని.. భూకబ్జాల కోసమే విశాఖపై వాలుతున్నారని అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్న జగన్ పాలనలో ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణలేకుండా పోయిందని దుయ్యబట్టారు ప్రత్తిపాటి. ఇదే సందర్భంగా స్థానికమంత్రి విడదల రజినిపైనా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ఎన్నికల్లోనే చిలకలూరిపేటలో 12 వేల దొంగఓట్లు చేర్చి ఆమె గెలిచారని, ఇప్పుడు మరోసారి అదే కుట్రలు అమలు చేస్తున్నారని మండిపడ్డారు. పురుషోత్తపట్నంలో దొంగఓట్లపై ఆధారాలతో సహా నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దొంగ ఓట్లు చేర్చారో లేదో ప్రతి ఇంటికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రికి సవాల్ చేశారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా దొంగఓట్లు తొలగించట్లేదని మండిపడ్డారు. చనిపోయిన వారి ఓట్లు కూడా తీయడం లేదన్నారు. దొంగ ఓట్ల మంత్రి ప్రత్యేకంగా ఒక ఐటీ కార్యాలయం ప్రారంభించి 10 మందిని పెట్టి పక్క గ్రామాలు, పక్క నియోజకవర్గాల్లో ఉన్న ఓట్లు తీసుకొచ్చి చిలకలూరిపేట పట్టణంలో పెద్దఎత్తున దొంగ ఓట్లు చేర్చుతున్నారని మండిపడ్డారు. సంక్రాంతిపాడు, వలపర్ల, తిమ్మాపురం, నాదెండ్ల, వేలూరుకు చెందిన ఓట్లను పట్టణంలో చేర్చుతున్నారని ఆధారాలతో సహా మీడియాకు వెల్లడించారు. ఆర్వో సక్రమంగా దర్యాప్తు జరిపితే 12 వేల దొంగ ఓట్లు బయట పడతాయని వెల్లడించారు. చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ కూడా దొంగ ఓట్ల మంత్రి ఏం చెబితే అదే చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్యలు తీసుకోకపోతే కోర్టులను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. చర్యలు తీసుకోకపోతే ఆర్వో కూడా మార్చాలని ఈసీని కోరతామని అన్నారు. చిలకలూరిపేటలో 2019 నుంచి ఓటరు జాబితాను



తనిఖీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేయబోతున్నామని వెల్లడించారు. అలానే, ఎన్నడూ లేనివిధంగా చిలకలూరిపేటలో దారుణాలు జరుగుతున్నాయి అనడానికి 307 కేసులే ఉదాహరణ అని చెప్పారు. చిన్నపాటి విషయంలో వైకాపా వారిలో వారికి వారే కేసులు పెట్టుకుని అప్పుడు ఉన్న సీఐ 307 కేసు పెట్టారని.. జడ్జి ఒప్పుకోక పోవడంతో మళ్లీ 326గా మార్చారని.. తర్వాత అధికార పార్టీ ఒత్తిడి మేరకు మళ్లీ గంజాయి కేసు పెట్టి జైలుకు పంపారన్నారు. వైకాపాలో ఉన్న వ్యక్తి.. రజినికి అత్యంత నమ్మకస్థుడు ఎలా చనిపోయాడో కూడా అధికార పార్టీ నేతలు సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు.

## రాష్ట్రాన్ని సర్వనాశనం చేసేందుకే ..

# అబద్ధపు మాటలతో ప్రచారం చేస్తున్న జగన్‌రెడ్డి

**- నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్**

**పెడన (చైతన్యరథం) :** ఈ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలుకు, ఈ వైసీపీ ప్రభుత్వం ప్రచారాల ఆర్భాటం చేయడం చూస్తుంటే మరల 2024 లో ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని దోచుకునేందుకు.. ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసేందుకు జగన్ ఎందుకు కావాలి అనే నినాదంతో అబద్ధపు మాటలు చెబుతున్నాడని, ఈ వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు 175 సీట్లు రావాలని ప్రచారం చూస్తుంటే ఈ రాష్ట్ర సంపదను దోచుకునేందుకని ప్రజలకు అర్థమైందని కాగిత కృష్ణ ప్రసాద్ ఆరోపంచారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ప్రజలపై ధరలు భారం మోపి పన్నుల రూపేనా ప్రతి కుటుంబంపై కూడా ఎనిమిది లక్షల 25వేల 549 రూపాయలు భారం మోపిందని కాగిత అన్నారు. అదేవిధంగా విద్యుత్ చార్జీల భారం 57 వేల కోట్లు ప్రజలపై భారాన్ని మోపింది.. ప్రజల ప్రాణాలను నాసిరకం మద్యం ద్వారా సర్వనాశనం చేసింది అని కాగిత అన్నారు. ఇసుక మాఫియా ద్వారా భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేసిన ఘనత ఈ వైసీపీ ముఖ్యమంత్రి కే దక్కిందని కాగిత అన్నారు. నవరత్నాల పేరుతో నవ మోసాలు చేసి ప్రజల్ని మభ్యపెట్టి ఈ రాష్ట్ర పురోభివృద్ధిని సర్వనాశనం చేసిందని కాగిత దుయ్యపట్టారు. ఎస్సీ



ఎస్టీ బీసీ మైనార్టీలకు సంక్షేమ పథకాలు నిర్వీర్యం చేసి వారికి ఇచ్చే నిధులను దారి మళ్ళించి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్ కు తరలించారు అని కాగిత అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీలకు తీరని అన్యాయం చేశారు ..బీసీలకు 56 కార్పొరేషన్ లు ఏర్పాటు చే సాం అని ఘనతగా చెప్పుకుంటూ వారికి ఆఫీసు లేక దిక్కుతోచక ఈ నాలుగు సంవత్సరాలు కాలం గడిపారు... ఈ వైసీపీ వారు మాయమాటలతో అన్ని వర్గాల వారిని మోసం చేసి ఈ వైసీపీ ప్రభుత్వం మరల అధికారంలోకి రావాలని అబద్ధపు మాటలు చెబుతూ ఈ రాష్ట్రప్రజలను మోసం చేస్తున్నారు అని కాగిత అన్నారు..జగన్ ఎందుకు కావాలో ఈ వైసీపీ వాళ్ళకే అర్థం కాని పరిస్థితి ఉందని కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు.

## వీరవల్లి రైల్వే గేటును వెంటనే పునరుద్ధించాలి..

# ప్రజల కష్టాలను తీర్చాలి

**- సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు**

**గన్నవరం (చైతన్యరథం):** జాతీయ రహదారి నుంచి రంగన్నగూడెం, మల్లవల్లి పారిశ్రామికవాడకు వెళ్లే రహదారిలో వీరవల్లి వద్ద ఉన్న రైల్వేగేటు కొంత కాలంగా మూసివేయడంతో స్థానికులు, ప్రయాణీకులతో పారిశ్రామికవాడకు వెళ్లేవారు ఇబ్బందులెదుర్కొంటున్నారు. వీరవల్లిలోని ఎల్.సీ నెం:331 రైల్వే గేటు మరమ్మత్తుల కోసమని నవంబరు 4 న అధికారంగా మూసివేశారు. మరమ్మతులు జరుగుతున్నాయని రైల్వే అధికారులు చెప్తున్నా అటు గన్నవరం




వరకు, ఇటు హనుమాన్ జంక్షన్ వరకు ఎలాంటి మరమ్మత్తులు జరగట్లేదని, కానీ గేటు మూసేశారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేసారు. రంగన్నగూడెం,సింగన్న గూడెం, కొమ్మూరు, నారాయణపురం గ్రామాలతో పటు మల్లవల్లి పారిశ్రామికవాడకు వెళ్లే కార్మికులతో పాటు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి రైతులు ఈ రహదారి వెంబడే ఉత్పత్తులను తరలిస్తారు. ప్రస్తుతం వీరందరూ 5 కిలోమీటర్ల దూరంలోని కోడూరుపాడులోని అండర్ టన్నెల్ గాని లేదా వేలేరు, రేమల్లే మీదుగా గాని ప్రయాణించాల్సిన పరిస్థితిని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ ఫోన్ లో సెంట్రల్ రైల్వే డీ.ఈ మహంక్ ఉపాధ్యాయతో మాట్లాడగా త్వరలోనే పరిష్కారమిస్తామని, అసిస్టెంట్ ఇంజనీర్ రైల్వేస్,ఏలూరు సంతోష్ కుమార్‌తో మాట్లాడగా మిషనరీ సమస్య వల్ల మరమ్మత్తులు ఆగిపోయాయని, పూర్తయిన వెంటనే పునరుద్ధరిస్తామని తెలిపారన్నారు. చెరుకు సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో రేపటిలోగా సమస్యను పరిష్కరించకుంటే రైతులతో కలిసి రైల్వే గేటు వద్ద నిరసన చేపడతామని "ఆళ్ళ" హెచ్చరించారు.

# బీసీలకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న నమ్మక ద్రోహంపై అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం

**- మైదుకూరు టీడీపీ ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్**

**కడప (చైతన్యరథం):** కడప కాగితాల పెంట కింగ్ ప్యాలెస్ పంక్షన్ హాల్ లో జరుగుతున్న 'బీసీలకు ప్రభుత్వ నమ్మక ద్రోహం పై ఐక్యపోరాటం' అనే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో అఖిల పక్షం రౌండ్ టేబుల్ సమావేశంలో మైదుకూరు ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. సమావేశంలో పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ...బీసీ నాయకునిగానే నాకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు టీటీడీ చైర్మన్ పదవి ఇచ్చారన్నారు. వైకాపా ప్రభుత్వం బీసీలను ఎక్కడ లీడర్స్ ను చేసిన దాఖలాలు లేవని, బీసీలకు అనేక పదవులు ఇచ్చామని చెప్పుకుంటున్నారు తప్పితే బీసీలకు న్యాయం జరగలేదు.

రాజకీయాలలో బీసీలు ఉండకూడదు అనే బీసీలపై జరుగుతున్న అన్యాయాన్ని, దాడులను రాష్ట్ర ప్రజలకు తెలిపేందుకు టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రంలోని అన్ని జోన్లలో, అన్ని పార్లమెంట్లలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి, ఇతర పార్టీలలో పనిచేసే ప్రజా




సంఘాల వారిని, బీసీలను కలుపుకొని బీసీల యొక్క డిమాండ్లైన చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించే అంశం, మహిళలకు కోట ఇచ్చారు కానీ.. సబ్ కోట ఏమి ఇస్తారనే అంశాలపై, ఆర్థికంగా కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి లక్ష కోట్లు ఇవ్వాలనే డిమాండ్ను , ఎస్సీలు, ఎస్టీల మాదిరిగానే బీసీ ఉద్యోగులకు ప్రమోషన్స్ లో భాగస్వామ్యం కల్పించాలనే అంశాలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు సపోర్టు గా సమావేశాలలో బీసీలందరూ ఒకటిగా చేరి చంద్రబాబునాయుడుని తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలని బీసీ నాయకులు, పిలుపునివ్వడం జరిగినది.

కడప పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షు లు మేకలు బాబు ఆధ్వర్యంలో జరిగిన"అఖిల పక్షం రౌండ్ టేబుల్ సమావేశంలో" ముఖ్య అతిధిగా మాజీ టిడిటి చైర్మన్ సుధాకర్ యాదవ్, మాజీ మంత్రి శ్రీ నిమ్మల కిష్టప్ప, పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి ఇతర బీసీ నాయకులందరు మరియు మాజీ ఎమ్మెల్యే, పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డపగారి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్. గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి టీడీపీతోనే ఆగిపోయింది : సునీత

- బెదిరింపులు, దౌర్జన్యాలు, సమస్యలు వైసిపితోనే మొదలయ్యాయి
- గ్రామాల్లో మేము చేసిన పనులు తప్ప ఎక్కడా అభివృద్ధి కనిపించలేదు
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధికారంలో నుంచి దిగిపోయిన రోజు ఎక్కడ అభివృద్ధి ఆగిఉందో ఇప్పుడు కూడా అక్కడే ఉందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో రెండవ రోజు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం కొనసాగింది. ముఖ్యంగా కాలనీలలో సమస్యలు తెలుసుకుంటూ సునీత ముందుకు సాగారు. టిడిపి ఇటీవల ప్రకటించిన మినీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ వారికి అందులో ఉన్న పథకాల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. ఏ ఇంట్లో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు.. వారికి కలిగే లబ్ధి ఎంత అన్నది లెక్కలతో సహా వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు 15వందల రూపాయలు ఆర్థిక సాయం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా, అమ్మకు వందనం కార్యక్రమం ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రతిఏటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు అందుతాయన్నారు. నిరుద్యోగులకు 3వేల రూపాయల భృతితో పాటు ఉద్యోగాల కల్పనపై కచ్చితంగా గ్యారెంటీ ఇస్తున్నట్లు ప్రకటించారు. రైతులకు ప్రతి ఏటా పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు సహాయం అందిస్తున్నామన్నారు. కాలనీలలో ప్రజలు సునీత దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు.

ముఖ్యంగా రోడ్లు తాగునీరు ఇళ్ల నిర్మాణం వంటి అంశాల గురించి సునీత దృష్టికి తీసుకొచ్చారు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో త్రాగునీటి పైప్ లైన్ ఎక్కడ దాకా వేశారో అక్కడే ఆగిపోయిందని గ్రామస్తులు అన్నారు. ఇళ్లు కట్టుకున్న కొత్త కాలనీలకు ఈ ప్రభుత్వం కనీసం మౌలిక వసతులు కల్పించలేదన్నారు. ఇంకా చాలామందికి ఇళ్లు కూడా మంజూరు కాలేదన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ఏదో ఉద్ధరిస్తామన్నట్లు హామీలు ఇచ్చారని కానీ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే సోదరులకు బెదిరింపులు దౌర్జన్యాల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలు తీర్చాలన్న దానిపై లేదని విమర్శలు చేశారు. చెన్నేకొత్తపల్లి మండలంలో వారు చేస్తున్న దౌర్జన్యాల గురించి ఎవరిని అడిగినా చెప్తారని అన్నారు. ప్రజలకు కనీసం మౌలిక వసతులు కల్పించనప్పుడు ఈ ఎమ్మెల్యే ఎందుకు ప్రభుత్వం ఎందుకు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలన్నీ తొలి ఆరు నెలల్లోనే పరిష్కరిస్తామని సునీత హామీ ఇచ్చారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమనించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేరుస్తుందని ఆమె భరోసా ఇచ్చారు..

## విజయ రాయుడు పాలెం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

**- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి**

**కాకినాడ రూరల్ (చైతన్యరథం) :** కరప మండలం విజయ రాయిడు పాలెం గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు మరియు కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు పాల్గొని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరలోనే ప్రజాక్షేత్రంలో పోరాడుతారని అన్నారు. జగన్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా బనాయించిన అక్రమ కేసులు వాటంతట అవే వీగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ జడ్పీటీసీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కైలే.. నీ కుర్చీ కూసాలు కదులుస్తాం..!

- అవినీతి సొమ్ముతో వచ్చిన కొమ్ములు విరుస్తాం
- రోడ్లు తవ్వి, చెట్లు నరికి, ప్రజల్ని ముప్పుతిప్పలు పెట్టే సభలు ఎవరి కోసం?
- ట్రంకు పెట్టెతో వచ్చిన కైలేకి కోట్ల ఆస్తి ఎలా వచ్చింది?
- డబ్బు కాదు ప్రజాభిమానం ముఖ్యమన్న వర్ల కుమార్ రాజా



**పామర్రు (చైతన్యరథం):** బస్సు యాత్రల పేరుతో ప్రజల సొమ్ముతో వేసిన రోడ్లు తవ్వేశారు. పంచాయతీల సొమ్ముతో నాటిన చెట్లను అదే పంచాయతీ సొమ్ముతో నరికేశారు. వైసీపీ జెండాలు కట్టుకోవడానికి పచ్చని చెట్లను నరికేసిన ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ కుర్చీ కూసాలు విరగ్గొట్టి.. అవినీతి సొమ్ముతో వచ్చిన కొమ్ముల్ని విరగ్గొట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ పామర్రు ఇంఛార్జి వర్ల కుమార్ రాజా హెచ్చరించారు. నియోజకవర్గం ఏమైనా నీ అయ్య జాగీరా అని ప్రశ్నించారు. బాపులపాడు నుండి ట్రంకు పెట్టెతో వచ్చిన ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌కు ఇంత తక్కువ కాలంలో ఇంత ఆస్తి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. సభా వేధికపై నీ మొహం చూసి జగన్ రెడ్డి తల తిప్పుకుంటే.. అది నీకు కాదు, ఈ దళిత జాతికి జరిగిన అవమానంగా మేము భావించాం. కానీ, డీవై దాసు అనే వ్యక్తిని దారుణాతి దారుణంగా అవమానించిన నీకు ఇంతకంటే మంచి పరిణామాలు ఎలా ఎదురవుతాయని ఎమ్మెల్యే అనిల్ కుమార్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎంతో ఆర్భాటంగా సభ పెట్టిన కైలే అనిల్ కుమార్.. మాట్లాడేందుకు మైకు పట్టుకోగానే సగం కుర్చీలు ఖాళీ అయ్యాయి. మాట్లాడడం మొదలెట్టగానే మూడొంతులు కుర్చీలు ఖాళీ అవ్వడం కనిపించలేదా అని ప్రశ్నించారు. డబ్బుతో జనాన్ని రప్పించగలరేమో గానీ, అభిమానాన్ని తెప్పించలేరని ఎద్దేవా చేశారు. నాలుగున్నరేళ్లుగా ఎమ్మెల్యేగా ఉండి కూడా నియోజకవర్గానికి పైసా పని చేయని ఎమ్మెల్యే ఉండి ఏం ప్రయోజనమని ప్రశ్నించారు. పాముల్లంక వంతెన పూర్తి చేయలేదు. ఏ గ్రామానికి కూడా పూర్తి స్థాయిలో తాగునీరివ్వలేకపోయారు. డ్రైనేజీలు బాగు చేయలేదు. రోడ్లపై గుంతలు పూడ్చలేదు. కానీ, సభల పేరుతో స్కూళ్లకు సెలవులిచ్చి, ఆర్టీసీ బస్సులను దారి మళ్లించి, అంబులెన్సుల్ని దిగ్బందించి ఏం సాధించారని ప్రశ్నించారు. రాష్ట్రానికి జగన్ రెడ్డి, నియోజకవర్గానికి కైలే అనిల్ కుమార్ చేసిన ద్రోహంపై ప్రజలు రగిలిపోతున్నారు. త్వరలోనే ప్రజాగ్రహ జ్వాలలో జగనాసురుడి దహనం తప్పదని వర్ల కుమార్ రాజా హెచ్చరించారు.



రాజ్యాధికారం ఇవ్వమంటే ఎవరు ఇవ్వరు పోరాడి లాక్కున్నవాడే రాజకీయ నాయకుడు సమాజంలో సగం మంది ఉన్న బీసీలు  కలిసికట్టుగా పోరాడి రాజ్యాధికారాన్ని సంపా దించాలి బీసీలలో అనేక కుల, మత వర్గాలున్నాయి.అయినా అందరూ ఒక్కటిగా ముం దుకు వెళ్ళి మన పరిపాలకులు ఎవరు అనేది  నిర్ణయించే శక్తిగా బీసీలు ఎదగాలి... అంటూ ఏలూరు పార్లమెంట్ బి.సి అఖిలపక్ష  సమావేశంలో సెంట్రల్ పోలిట్ బ్యూరో  సభ్యులు,యనమల రామకృష్ణుడుతో నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు కలిసి పాల్గొన్నారు.

## సొంత పార్టీ కార్యక్రమాలకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న జగన్ రెడ్డి


**- టీడీపీ తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర**




**విజయవాడ (చైతన్యరథం):** సొంతపార్టీ కార్యక్రమాలకు ప్రజాధనాన్ని జగన్ రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారని టీడీపీ తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర మండిపడ్డారు. వైసిపి పార్టీ నిర్వహిస్తున్న ఆంధ్ర రాష్ట్రానికి మళ్ళీ జగనన్నే కావాలి కార్యక్రమానికి అధికారులను, ప్రజాధనాన్ని ఉపయోగించడాన్ని ఆమె తప్పుపట్టారు. రాష్ట్రంలో అధికార యంత్రాంగం కూడా బరితెగించి వైసిపి కార్యకర్తల్లాగా ప్రవర్తించడం రాజ్యాగ విరుద్ధమన్నారు. పార్టీ కార్యక్రమాలు సొంత డబ్బులతో నిర్వహించుకోవాలి తప్ప.. అధికారం ఉంది కదా అని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం రాజ్యాంగం ఉల్లంఘన అవుతుందన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, మళ్లీ సిగ్గు లేకుండా ప్రజల దగ్గరికి వెళ్లి ఏం మొహం పెట్టుకొని జగనన్నే రావాలని అడుగుతారని ఎద్దేవా చేశారు. ప్రజా వేదికను కూల్చినందుకు జగన్ కావాలా.. అమరావతి రాజధానిని చంపినందుకు జగన్ కావాలా... రాజధాని రైతులను బూటు కాళ్లతో తన్నినందుకు జగన్ కావాలా.... పోలవరాన్ని పడుకో పెట్టినందుకు జగన్ కావాలా.... ప్రత్యేక హోదాని ఢిల్లీలో తాకట్టు పెట్టినందుకు జగన్ కావాలా....  మూడు రాజధానులు అంటూ మూడు ముక్కల ఆటాడినందుకు జగన్ కావాలా... నాసిరకం మద్యం ఎక్కువ రేట్లు అమ్ముతూ మహిళల మెడలో పుస్తెలు తెంపుతున్నందుకు జగన్ కావాలా... రోడ్లు గుంతల మయం చేసినందుకు జగన్ కావాలా... ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలను హత్యలు, అత్యాచారాలు చేస్తున్న కళ్ళుండి కబోదిలా ప్రవర్తించినందుకు జగన్ కావాలా... నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచినందుకు జగన్ కావాలా... కరెంటు చార్జీలు ఎవరికి అర్థం కాకుండా ఎనిమిది సార్లు పెంచినందుకు జగన్ కావాలా... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అదుపుతప్పినందుకు జగన్ కావాలా..  డ్వాక్రా మహిళల పొదుపు సొమ్మును కూడా కాజేసినందుకు జగన్ కావాలా... అప్పులు చేస్తూ పాలన చేస్తున్నందుకు జగన్ కావాలా... అన్ని రకాలుగా రాష్ట్రాన్ని నాశనం చేసి, దివాలా తీయించి, ఆంధ్ర రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేవారు కరువైపోయారని, సైకో జగన్ రెడ్డి పాలన పోవాలంటే తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర ప్రజలందరూ మద్దతు పలకాలన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తించిన ప్రతి అధికారి రేపు రాబోవు రోజుల్లో న్యాయస్థానంలో దోషిగా నిలబడవలసి వస్తుందని హెచ్చరించారు.

## సింగరంపాలెంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళా చైతన్య రథయాత్ర

**- హాజరైన జ్యోతుల నెహ్రూ**



**గండేపల్లి (చైతన్యరథం) :** గండేపల్లిమండలం సింగరంపాలెం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళా చైతన్య రథయాత్ర సింగరంపాలెం గ్రామంలో గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై  బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళల చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రథయాత్ర కమిటీ ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు సాయి తేజ, కంచుమర్తి రాఘవ హాజరై గ్రామంలో మహిళలతో ఇంటింటికీ తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వండి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తారని నమ్మించి మోసం చేసి రాష్ట్రాన్ని 30 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లిన ఈ జగన్ రెడ్డిని త్వరలోనే ఇంటికి పంపించడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని వెజినరీ నేత ఉమ్మడి రాష్ట్రాన్ని, విభజన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన స్వర్ణాంధ్ర సృష్టికర్త చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకో వాల్సిన చారిత్రాత్మక అవసరం మనందరి మీద ఉందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ 1500/- లు, తల్లికి వందనం కింద చదువుకునే పిల్లలు అందరికి సంవత్సరానికి రూ 15000/- లు, దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితం, అదే విధంగా జిల్లా పరిధిలో బస్సు ప్రయాణం ఉచితం తదితర సంక్షేమ పథకాలు తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన మొదటి వంద రోజుల్లోనే ప్రవేశపెడుతుంది అని, కాబట్టి వచ్చే 2024 ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రిని గా జ్యోతుల నెహ్రూ ను ఎమ్మెల్యేగా చేసుకోవాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, అక్కిన సుదర్శన్ రావు, బోళ్ల సతీష్, బోళ్ల ప్రతాప్, అక్కిన రామకృష్ణ, అక్కిన ధర్మరాజు, పోతుల వీర్రాజు, గుంటపల్లి బాలకృష్ణ, ఆదిరెడ్డి బుజ్జి, కోట సత్యవతి,  పోలినాటి ధర్మానందకుమారి, నకి రెడ్డి సూర్యావతి,తిప్పన సత్యవతి, గొల్లవిల్లి వరలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్దాం!

- నాలుగున్నరేళ్ల జగన్ రెడ్డి పాలనలో బీసీలకు తీవ్రమైన అన్యాయం
- బీసీలను మనుషులుగా చూడ్డం మానేసి ఓట్లుగా చూస్తున్న జగన్ రెడ్డి
- జనాభాకు తగ్గ అవకాశాలు దక్కించుకున్నపుడే బాగుపడతామని మూకుమ్మడి నినాదం
- మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, టీడీపీ నాయకులు



**ఏలూరు (చైతన్యరథం):** నాలుగున్నర సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని బీసీలు దశాబ్దాల క్రితం పరిస్థితులకు దిగజారిపోయారని ఏలూరులో నిర్వహించిన 'బీసీలకు ప్రభుత్వ నమ్మక ద్రోహం' సభలో నేతలు ముక్తకంఠంతో నినదించారు. ప్రజాస్వామ్య దేశంలో సగానికి పైగా జనాభా కలిగిన బీసీలు ఇంకా రెండో శ్రేణి ప్రజలుగా మాత్రమే ఉండడం అత్యంత బాధాకరమని నేతలు ముక్తాయించారు. మెరుగైన విద్య, సముచిత ఉపాధితోనే సమాజంలో రాణించగలమని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. దశాబ్దాలుగా ఓటర్లుగా మాత్రమే మిగిలిపోయిన బీసీలకు అన్న ఎన్టీఆర్ రాజ్యాధికారం కల్పించారు. వెనుకబడిపోయిన బీసీలు చదువుకుంటే బాగుపడతారనే లక్ష్యంతో ఎన్టీఆర్ రెసిడెన్షియల్ స్కూల్స్ తెచ్చారు. రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం అన్ని రకాల్నాగా బీసీలను అణగదొక్కుతోంది. దశాబ్దాల క్రితం నాటి పరిస్థితులు, దుస్థితికి బీసీలను నెట్టేసి తిరిగి ఓటర్లుగా చూసే పరిస్థితి దాపురించిందని అసహనం వ్యక్తం చేశారు. కుతంత్రాలు, కుల తంత్రాలను తట్టుకుని ఐక్యంగా నిలబడినపుడే బీసీలు ఎదిగే అవకాశం లభిస్తుంది. రాజకీయాల్లో ప్రస్తుతం సేవా భావం పోయి డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోయింది. బీసీల కులగణన చేయాలని గతంలో తీర్మానం చేస్తే ఇప్పటి వరకు ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు కులగణన పేరుతో కుటిల రాజకీయానికి తెరలేపింది. నాలుగున్నరేళ్ల పాటు ఎందుకు నోరెత్తలేదో సమాధానం చెప్పడం లేదు. జనాభాకు తగ్గ బడ్జెట్, జనాభాకు తగ్గ అవకాశాలు, జనాభాకు తగ్గ ప్రభుత్వ సాయం దక్కించుకునేలా మన బీసీలంతా ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు. పేదల్ని ధనికుల్ని చేయడమే ధ్యేయంగా రాబోయే మేనిఫెస్టోలో బీసీలకు పెద్దపీట వేస్తాం. చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కచ్చితంగా ఉండాలి. తెలుగుదేశం జనసేన కలిసి ఏపీ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తుంది. బీసీలు టీడీపీతోనే ఉన్నారు. ఎమ్మెల్యే సీట్లు రాని ప్రతి బీసీ కులాలకు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తాం. ప్రతి చిన్న కులానికి కూడా రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తామని యనమల హామీ ఇచ్చారు.

**శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ..** ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలు బీసీలను గుర్తిస్తున్నాయి. బీసీలకు బడ్జెట్ కేటాయింపులు, ఖర్చుల్లో తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. రిజర్వేషన్ల రద్దు అత్యంత దుర్మార్గమైన పని అన్నారు. బీసీ సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించింది. 56 కార్పొరేషన్లు పెట్టినా, ఒక్క కార్పొరే షన్ ద్వారా కూడా రూపాయి రుణం ఇచ్చిన దాఖలాలు లేవు. సామాజిక వర్గాల గొంతు కోస్తూ, సామాజిక బస్సు యాత్ర అంటూ దగా చేస్తున్నారు. రాష్ట్రంలో వ్యవస్థల్ని గాడిన పెట్టే ప్రభుత్వాలు ఏర్పాటైతేనే ప్రజాస్వామ్య బద్ధంగా బీసీల హక్కులు గౌరవింపబడతాయన్నారు.

**నూజివీడు ఇంఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..** బీసీ హక్కుల కోసం దశాబ్దాలుగా పోరాటం చేశాం. కొన్ని సాధించుకున్నాం. కానీ, నేడు మళ్లీ పోరాటాలు చేయాల్సిన పరిస్థితిని జగన్ రెడ్డి సృష్టించారు. స్వయం ఉపాధి పథకాలు, రుణాలు పునరుద్ధరణతోనే సొంత కాళ్లపై నిలబడగలుగుతాం. మన బీసీల ఓటుతో రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు.

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడిశెట్టి గోపి మాట్లాడుతూ..** రాష్ట్రంలో కొన్ని వర్గాల పట్ల ఇప్పటికీ నెలకొన్న కుల వివక్ష అత్యంత బాధాకరం. కష్టపడి పని చేసే ప్రతి చేతి వృత్తిదారుడికి కూడా 50 సంవత్సరాలకే పెన్షన్ వచ్చేలా చూడాలి. గొంతు లేని బీసీ వర్గాలపై జరుగుతున్న దాడుల్ని నియంత్రించేలా చట్టాలురావాలి. స్వయం ఉపాధి రుణాలు, అందించాలన్నారు.

**రజక వర్గానికి చెందిన వీరవల్లి సత్యన్నారాయణ మాట్లాడుతూ..** గతంలో సబ్సిడీతో స్వయం ఉపాధి రుణాలు, పరికరాలు అందించడంతో ఎంతో కొంత ఉపాది లభించేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకుండా పోయింది. కుల వృత్తి చేసుకునే వారిలో కొందరికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అందిస్తున్నాయన్నారు.

**విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు.. యలబాక కృష్ణ మాట్లాడుతూ..** విశ్వబ్రాహ్మణులు జనాభా పరంగా ఎక్కువగా ఉన్నా.. రాజకీయంగా అంత అవకాశాలు అందుకోలేకపోతున్నారు. కార్పొరేషన్లు దిష్టిబొమ్మలుగా మారాయి. బీసీ ఓట్లపై ఉండే శ్రద్ధ బీసీల అభ్యున్నతిపై లేకుండా పోయింది.

**శ్రీశయన సంఘం నాయకులు కృష్ణబాబు మాట్లాడుతూ..** కళాకారుల గొంతులు గత నాలుగున్నరేళ్లుగా నొక్కేస్తున్నారు. కళాకారుల్ని ప్రతి సమావేశాలకు పిలవడం ద్వారా వారి గొంతు వినిపించే అవకాశం లభిస్తుంది. మహిళల్ని ప్రోత్సహించడం ద్వారా మాత్రమే చేతి వృత్తులు అభ్యున్నతి సాధిస్తాయి.

అగ్నికుల క్షత్రియ సంఘం నాయకులు అంద్రాజు శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాజకీయాల్లో ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా మాత్రమే బీసీలు అభివృద్ధి పథంలో నడుస్తారని పేర్కొన్నారు.

**బీఎస్పీ నేత సిర్రా భరత్ మాట్లాడుతూ..** బీసీలు అందరూ కలసి కట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి పథంలో నడుస్తామని, అప్పుడే హక్కులు సాధించుకోగలం అన్నారు. కార్యక్రమానికి జనసేన, బీజేపీ, బీఎస్పీ నేతలు హాజరయ్యారు.

## రాష్ట్రాభివృద్ధి జరగాలంటే బాబు రావాలి

**- మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య**



**నందిగామ (చైతన్యరథం):** బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నందిగామ పట్టణం 13వ వార్డు పిన్నమనేనినగర్ నందు ఇంటింటికి తిరుగుతూ టీడీపీఅధికారంలోకి రాగానే ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి చేకూరే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, నేతల బృందంతో కలిసి ష్యూరిటీ బాండ్లను తంగిరాల సౌమ్య ప్రజలకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎక్కడ చూసినా దోచుకోవడం... దాచుకోవడం తప్పా అభివృద్ధి అనేది లేకుండా పోయిందన్నారు. ఇసుక బకాసురులు రాత్రికి రాత్రులు కనీసం అనుమ తులు కూడా లేకుండా ఇసుకను రాష్ట్రాలను దాటిస్తూ కోట్లకు కోట్లు పడగెత్తుతున్నారని అన్నారు. సైకో జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇంటింటికి తిరుగుతూ టీడీపీ అధికారంలోకి రాగానే ప్రజలకు చేకూరే ప్రయోజనాలను తెలియజేయాలని సౌమ్య సూచించారు.

## మునిరత్నంపై వైసీపీ నాయకుల రాళ్లదాడిని ఖండిస్తున్నాం

**- టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జి నరసింహా యాదవ్**

**తిరుపతి(చైతన్యరథం):** చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు మునిరత్నం నాయుడు పైన వైసీపీ నాయకులు రాళ్ల దాడిని ఖండిస్తున్నామని టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జి నరసింహా యాదవ్ అన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నేత భీమవరం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మునిరత్నం నాయుడు పై కొంతమంది వైసీపీ అగాంతకులు చేసిన రాళ్ల దాడిని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని తెలియజేస్తున్నామన్నరు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి కూడా తెలుగుదేశం పార్టీ నాయకుల పైన భౌతిక దాడులు అక్రమ కేసులు హత్యాయత్నం కేసులు జరుగుతున్నాయని, మా నేత నారా చంద్రబాబునాయుడు పైనే అక్రమ కేసులు పెట్టి ఏ విధంగా రాక్షస ఆనందం పొందుతున్న జగన్మోహన్ రెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన విధంగా ఓటు ద్వారా గుణపాఠం చెబుతారు.

# రాష్ట్రానికి జగన్ అవసరం లేదు

- రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే బాబు రావాలి
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



**మైలవరం (చైతన్యరథం):** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఏపీకి జగన్ అవసరం అనే కార్యక్రమంపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రావాలని అన్నారు. బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం శుక్రవారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి బండి టవర్స్ లో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో టీడీపీని గెలిపించి బాబును సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జగన్ అవసరం ఎందుకని ప్రశ్నించారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారనా? రోడ్లు వేశారనా? ఉద్యోగులకు సమయానికి జీతాలిస్తు న్నాడనా? ఇసుక, మద్యం, విద్యుత్ చార్జీలు తగ్గించాడనా? ఆయన అవసరం అని మండిపడ్డారు. రైతులను పీకల్లోతు ముంచేసిన జగన్ మనకు అవసరమా అని ప్రశ్నించారు. విజయ సాయిరెడ్డికి, వై.వి.సుబ్బారెడ్డికి, సజ్జల రామకృష్ణారెడ్డికి, పేటీఎం బ్యాచ్‌కి జగన్ అవసరమని పేర్కొన్నారు. అధికారులను ఆటబొమ్మలను చేసి ఆయన కోసం ప్రచారం చేయించు కుంటున్నారని ఎద్దేవా చేశారు. జనం ఛీకొడుతున్నా సిగ్గు లేకుండా ఏపీకి జగన్ అవసరం అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను నమ్మించి వైసీపీ ప్రభుత్వం చివరకు వంచించిందని ధ్వజమెత్తారు. విధ్వంస పాలనతో అన్ని వర్గాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోందని మండిపడ్డారు. బిల్లులు ఇష్టారాజ్యంగా పెంచేసి వైసీపీ ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర భవిష్యత్తు.. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే.. మళ్లీ చంద్ర బాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపు నిచ్చారు.

## రైతన్నలకు తెలుగుదేశం భరోసా.. ప్రతీ యేటా 20 వేలు ఆర్థిక సహాయం

**- గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల**



గిద్దలూరు (చైతన్యరథం): రాష్ట్రంలోని రైతు సోదరులందరికి తెలుగుదేశం అండగా ఉంటుందని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి రైతు సోదరులకు భరోసానిచ్చారు... బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా కంభం మండలం, లింగోజీపల్లె గ్రామంలో పర్యటించిన అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ప్రతీ యేటా అన్నదాత పథకం ద్వారా రూ. 20 వేలు ఆర్థిక సహకారం అందించటం జరుగుతుందని అన్నీ వర్గాల సంక్షేమం కోసం చంద్రబాబునాయుడు కట్టుబడి ఉన్నారని బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం మినీ మ్యానిఫెస్టోను ప్రవేశపెట్టటం జరిగిందని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్నీ వర్గాల ప్రజలు చంద్రన్నకు మద్దతుగా నిలిచి సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

# సెమీస్‌లో భారత్ ప్రత్యర్థి న్యూజిలాండ్..?

- ఈసారి చరిత్ర తిరగరాస్తారా..?
- పాక్ పని ముగిసినట్లేనా..?
- మరో మూడు రోజుల్లో నాకౌట్ దశలోకి వరల్డ్ కప్ క్రికెట్ 2023




**న్యూఢిల్లీ:** రసవత్తరంగా సాగుతున్న వరల్డ్ కప్ క్రికెట్ 2023 తుది అంకానికి చేరుకుంది. మరో మూడు రోజుల్లో నాకౌట్ దశ అంటే సెమీస్ మ్యాచ్‌లు ప్రారంభమౌతున్నాయి. మొదటి సెమీఫైనల్‌లో భారత్ ఎవరితో ఢీ కొట్టనుందో అధికారికంగా వెల్లడికానప్పటికీ ఇప్పటికున్న పరిస్థితిని అంచనా వేస్తే ఇప్పటికే నాలుగో స్థానంలో ఉన్న న్యూజిలాండ్‌తోనే పోటీపడే అవకాశం ఉంది. ఇక రెండో సెమీస్ రెండు, మూడు స్థానాల్లో ఉన్న దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య జరగనుంది. పసికూనగా వరల్డ్ కప్‌కి దిగిన అఫ్ఘనిస్తాన్ సంచలన విజయాలు, దక్షిణాఫ్రికాను ఓడించిన నెదర్లాండ్స్ లాంటి అద్భుతాలు జరిగినప్పటికీ సెమీస్‌కు మాత్రం అందరూ ఊహించిన జట్లే చేరుకున్నాయి. బలాబలాల రీత్యా సమ ఉజ్జీలుగా ఉన్న ఈ నాలుగు జట్ల మధ్య పోరు ఉత్కంఠభరితంగా సాగనుంది. ఈరోజు జరగాల్సిన పాకిస్తాన్, ఇంగ్లండ్ మ్యాచ్ తర్వాతనే నాలుగో స్థానంలో ఎవరుంటారనేది అధికారికంగా వెల్లడికానున్నప్పటికీ పాక్‌కు మాత్రం సెమీస్‌కు చేరుకోవడం ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యమయ్యే పని కాదు.

**ఇక పాకిస్తాన్ ఇంటికే..!**

శనివారం నాడు ఇంగ్లండ్‌తో పాకిస్తాన్ లీగ్‌లో తన చివరి మ్యాచ్‌లో తలపడుతోంది. పాయింట్ల పట్టికలో ఎనిమిది మ్యాచ్‌లు ఆడి నాలుగు మ్యాచ్‌లు గెలిచి ఎనిమిది పాయింట్లతో పాకిస్తాన్ ఐదో స్థానంలో ఉంది. ఒక వేళ ఇంగ్లండ్‌పైన గెలిచినప్పటికీ పాయింట్ల పరంగా న్యూజిలాండ్‌తో సమానమైనప్పటికీ రన్‌రేట్ పరంగా ఆ జట్టును అందుకోవడం కష్టమౌతుంది. న్యూజిలాండ్‌కు మించి రన్‌రేటు సాధించాలంటే ఇంగ్లండ్‌పై 287 పరుగుల తేడాతో పాకిస్తాన్ విజయం సాధించాల్సి ఉంటుంది. లేదా పాక్ లక్ష్యాన్ని చేధించాల్సి వస్తే 284 బంతులను మిగిల్చి అంటే మూడు ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించాల్సి ఉంటుంది. ఇది సాధ్యమయ్యే పని కాదు. ఇది తెలిసే పాకిస్తాన్ మాజీ కెప్టెన్ వసీం అక్రం సైతం పాక్ సెమీస్ కెళ్లాలంటే ఇంగ్లండ్ ఆటగాళ్లను బంధించి బయటకు రానివ్వకుండా చేసి టీమ్ నంతా టైమ్ అవుట్ చేయాల్సి ఉంటుందని జోకులేసారు. ఈ పరిస్థితి దృష్ట్యా నాలుగో స్థానంలో న్యూజిలాండే ఉంటుంది కాబట్టి ఆ జట్టుతో భారత్ మొదటి సెమీస్ ఆడనుంది.

**భారత్ చరిత్ర తిరగరాస్తుందా..?**

భారత్, న్యూజిలాండ్ మధ్య శత్రుత్వ పోటీ లేనప్పటికీ పోరు మాత్రం ఎప్పుడూ రసవత్తరంగానే ఉంటుంది. వరల్డ్‌కప్‌లలో మాత్రం భారత్‌పై కివీస్ జట్టుదే పై చేయిగా ఉంది. ఇప్పటి వరకు వరల్డ్ కప్‌లలో రెండు జట్లు పది మ్యాచ్‌లు ఆడగా కివీస్ ఐదు మ్యాచ్‌ల్లో భారత్ నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచాయి. ఒక మ్యాచ్ రద్దయింది. అయితే గత రెండు వరల్డ్ కప్‌లలో సెమీస్‌లో భారత్ కివీస్ చేతిలోనే ఓడిపోయింది. మళ్లీ ఈసారి కూడా సెమీస్‌లో భారత్ కివీస్‌తోనే పోటీపడాల్సి వచ్చింది. గత రెండు వరల్డ్ కప్‌ల సెంటిమెంట్ కొనసాగుతుందా అనే టెన్షన్ భారత్ ప్రేక్షకుల్లో నెలకొంది. అయితే ఈ వరల్డ్ కప్‌లో భారత్ తిరుగులేని జట్టుగా నిలబడింది. ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. లీగ్ మ్యాచ్‌ల్లో ఒకసారి కివీస్‌ను కూడా ఓడించింది. అదే ఊపును కొనసాగించి సెమీస్‌లోనూ భారత్ గెలిచి చరిత్ర తిరగరాయాలని అందరూ కోరుకుంటున్నారు. వరల్డ్‌కప్ చరిత్రలో 2007 తర్వాత అన్ని ఆడిన అన్ని మ్యాచ్‌లను గెలిచిన రికార్డు ఇప్పటి వరకు ఆస్ట్రేలియా పేరుపైనే ఉంది. సోమవారం నెదర్లాండ్స్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ విజయం సాధిస్తే ఆ ఘనతను దక్కించుకున్న దేశంగా భారత్ రికార్డులకు ఎక్కనుంది.

**సంచలన జట్టు అఫ్ఘనిస్తాన్**

ఈ వరల్‌కప్‌లో అఫ్ఘనిస్తాన్ జట్టు అందర్నీ అబ్బురపరిచింది. పసికూనగా ప్రపంచ కప్‌లోకి ప్రవేశించినప్పటికీ సంచలన విజయాలను నమోదు చేసుకుంది. ముఖ్యంగా డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌ను మట్టి కరిపించి ఔరా అనిపించింది. పాకిస్తాన్, శ్రీలంకను కూడా ఓడించి పాయింట్ల పట్టికలో పైకి ఎగబాకింది. ఆస్ట్రేలియాను కూడా వణికించింది. మాక్స్‌వెల్ ఒంటరి పోరాటం లేకుంటే అఫ్ఘనిస్థాన్ సెమీస్‌కు చేరుకున్నా ఆశ్చర్యపడాల్సి వచ్చేది కాదు. దక్షిణాఫ్రికాతోనూ హోరాహోరిగా తలపడింది.

మూడో వరల్డ్ కప్ మాత్రమే ఆడుతూ జట్టులో 90 శాతం ఆటగాళ్లంతా 25 ఏళ్ల లోపు వాళ్లయుండి కూడా అద్భుత విజయాలు సాధించింది. క్రికెట్ ఆడడం ప్రారంభించిన 25 ఏళ్లలోనే ఈ స్థాయి విజయాలను సాధించడమంటే మాములు విషయం కాదని, మిగిలిన దేశాలకైతే ఈ స్థాయికి చేరుకోవడానికి 50-60 ఏళ్ల సమయం పడుతుందని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ అద్భుతమైన ప్రతిభతో అందరి మనసులు దోచుకున్న అఫ్ఘనిస్తాన్ వచ్చే వరల్ కప్ కూడా క్వాలిఫై అయిపోయింది.

## 11.5 కోట్ల పాన్ కార్డులు ఢమాల్

**న్యూఢిల్లీ:** నిర్దేశిత గడువులోగా ఆధార్ కార్డులు అనుసంధానించని కారణంగా 11.5 కోట్ల పాన్ కార్డులు డీయాక్టివ్ అయ్యాయి. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆర్‌టీఐ కార్యకర్త శేఖర్ గౌర్ దాఖలు చేసిన ఆర్టీఐ దరఖాస్తుకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఈ మేరకు సమాధానం ఇచ్చింది. ఆధార్‌తో పాన్ అనుసంధానం గడువు ఈ ఏడాది జూన్ 30వ తేదీతో ముగిసింది. దేశంలో 70.24 కోట్ల పాన్ కార్డ్ హోల్డర్లు ఉండగా, వీరిలో 57.25 కోట్ల మంది ఆధార్‌తో పాన్ కార్డులు అనుసంధానం చేసుకున్నారు. 12 కోట్లకు పైగా పాన్ కార్డులు ఆధార్‌తో లింక్ చేయలేదు. వీటిలో 11.5 కోట్ల కార్డులు డీయాక్టివేట్ అయ్యాయి. పాన్ కార్డ్ కొత్త దరఖాస్తుదారుల ఆధార్-పాన్ అనుసంధానం అప్లికేషన్ స్టేజ్‌లోనే ఆటోమేటిక్‌గా లింక్ అవుతాయి. ఆదాయం పన్ను చట్టం 139ఏఏలోని సబ్ సెక్షన్ (2) ప్రకారం 2017 జూలై 1కి ముందు, ఆ తర్వాత పాన్ కార్డులు తీసుకున్న వారికి పాన్-ఆధార్ అనుసంధానం తప్పనిసరని ఆర్టీఐ సమాధానంలో సీబీడీటీ తెలిపింది. సెక్షన్ 234హెచ్ ప్రకారం, ఆధార్-పాన్ అనుసంధానం గడువులోగా చేయని వ్యక్తులు పాన్ రీయాక్టివ్ చేసుకునేందుకు రూ.1,000 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. తొలుత మార్చి 30 వరకూ అనుసంధానానికి కేంద్ర అవకాశం ఇవ్వగా, చివరి అవకాశంగా జూన్ 30 వరకూ గడువు ఇచ్చింది. ఎవరైతే జూన్ 30 గడువును మిస్ అయ్యారో, వారు ఫెనాల్టీ చెల్లించి తమ పాన్ కార్డును తిరిగి పునరుద్ధరించుకోవచ్చు. పాన్ కార్డు పునరుద్ధరించడానికి 30 రోజుల సమయం పడుతుంది.

## మీరు నిప్పుతో ఆడుతున్నారు..!

- పంజాబ్ గవర్నర్‌పై సుప్రీంకోర్ట్ ఆగ్రహం

**న్యూఢిల్లీ:** పంజాబ్ గవర్నర్‌కు, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి నలుగుతున్న వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పంజాబ్ ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా ఎక్కువ రోజులు ఆయన దగ్గరే పెట్టుకోవడంపై పంజాబ్ గవర్నర్‌పై సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పంజాబ్ ప్రభుత్వం, గవర్నర్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభన తీవ్ర ఆందోళన కల్గించే అంశమని పేర్కొంది. అసెంబ్లీ తీర్మానించిన బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండడంపై పంజాబ్ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. ఎన్నో ఏళ్లుగా మన దేశం సంప్రదాయాల ప్రకారం నడుస్తోందని, దాన్ని కొనసాగించాల్సిన బాధ్యత మనపై ఉందని ఈ సందర్భంగా చంద్రచూడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిల్లులకు ఆమోదం తెలపకపోవడంపై పంజాబ్ గవర్నర్‌ను ఉద్దేశించి మీరు నిప్పుతో ఆడుతున్నారంటూ తీవ్రంగా వ్యాఖ్యానించింది. అంతేకాకుండా అసెంబ్లీ సమావేశం రాజ్యాంగ విరుద్ధమంటూ గవర్నర్ పేర్కొనడాన్ని తప్పు పట్టింది. అదే సమయంలో ప్రోరోగ్ చేయకుండా అసెంబ్లీ సమావేశాలను ఎందుకు వాయిదా వేశారంటూ పంజాబ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇదిలా ఉంటే పెండింగ్ బిల్లులు ఆమోదించే విషయమై ఇటీవల జరిగిన వాదనల్లోనూ గవర్నర్ల తీరుపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రజలెన్నుకున్న ప్రజాప్రతినిధులం కాదన్న విషయాన్ని గవర్నర్లు విస్మరించరాదని పేర్కొంది. ఈ విషయంపై గవర్నర్లు తమ పనితీరుపై ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది.

## ఢిల్లీ కాలుష్యంపై కేజ్రీవాల్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు చీవాట్లు

**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీని పట్టి పీడిస్తున్న వాయు కాలుష్యంపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా శుక్రవారం సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కాలుష్యకట్టడిపై కేజ్రీవాల్ సర్కార్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలుష్యానికి ప్రధాన కారణం పంట వ్యర్థాలు తగలబెట్టడమేనా అన్న అంశంపై విచారిస్తుండగా.. పొరుగు రాష్ట్రాల్లో వరిగడ్డిని కాల్చడాన్ని కట్టడి చేయడంలోనూ ప్రభుత్వం విఫలమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఈ విషయంలో తాము జోక్యం చేసుకుంటేనే ప్రభుత్వంలో చలనం వస్తుందా అని ప్రశ్నించింది. ఏటా ఇదే సమస్య ఉత్పన్నమవుతోందని పేర్కొంది. వాయు కాలుష్యంలో 24% గడ్డి కాల్చడం వల్లే ఉత్పన్నం అవుతోందని వెల్లడించింది. "ప్రతి సంవత్సరం ఢిల్లీని కాలుష్య సమస్య వెంటాడుతూ ఉంది. మేం జోక్యం చేసుకుంటే కానీ ప్రభుత్వంలో చలనం రావట్లేదు. పంజాబ్, హరియాణాల్లో గడ్డి కాల్చడం వల్ల కాలుష్యం పెరుగుతోంది. గడ్డి కాల్చడం వల్ల 24 శాతం గాలి కలుషితం అవుతోంది. బొగ్గు, బుడిద వల్ల 17 శాతం, వాహనాల వల్ల 16 శాతం గాలి కలుషితమవుతోంది. ఇదంతా ఢిల్లీ ప్రభుత్వానికి తెలుసు. అయినా సుప్రీంకోర్టు జోక్యం చేసుకునే వరకు స్పందన కరవయింది. వాహనాల్లో సరి - బేసి విధానం అమలు చేయాలా వద్దా అన్నది మాపై వదిలేయకండి. ప్రజల ఆవేదనను దేవుడు గమనించాడేమో. నిన్న రాత్రి వర్షం కురిపించాడు. దీంతో కొంత ఉపశమనం లభించింది.

ప్రభుత్వ చర్యలు మాత్రం ఏమీ లేవు. వరికి బదులుగా పంజాబ్, హరియాణా రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా ప్రభుత్వాలు అవగాహన కల్పించాలి. ఇప్పుడు సరిబేసి విధానం అమలు చేస్తామని చెబుతున్నారు. దీని వల్ల ఏం ఉపయోగం. పని చేయకుండా కోర్టుపై ఆ భారాన్ని వదిలేసి.. కోర్టు ఆదేశాల వల్ల కాలుష్యం ఏర్పడిందని మీరు చెబుతారు" అని ప్రభుత్వాన్ని ఉద్దేశించి కోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. సరి - బేసి విధానాన్ని సుప్రీంకోర్టు సమీక్ష తరువాత అమల్లోకి తీసుకోస్తామని కేజ్రీవాల్ సర్కార్ చెప్పింది. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా యాప్ ఆధారిత ట్యాక్సీలను నిషేధించాలని రవాణా శాఖను కోరినట్లు ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ తెలిపారు. ఇతర రాష్ట్రాల నంబర్ ప్లేట్లు కలిగిన వాహనాల రాకపోకల్ని నిషేధిస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు.



## పూరి ఆలయంలో తొక్కిసలాట..

- పదిమందికి గాయాలు

**కటక్ :** ఒడిశాలోని సుప్రసిద్ధ పూరీ జగన్నాథ స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో పది మంది కి పైగా భక్తులు గాయపడ్డారు. క్షతగాత్రులను పూరీ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఉదయం 'మంగళ ఆలటి' నిర్వహించిన తరువాత భక్తులను లోపలకు అనుమతించడంతో ఆలయం మెట్లపై ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది.



## ఉగ్రదాడి ముప్పు..
## రామాలయం చుట్టూ భద్రత?

**న్యూఢిల్లీ:** అయోధ్యలోని రామాలయం చుట్టూ భద్రతను సాయుధ బలగాలు మరింత కట్టుదిట్టం చేస్తున్నాయి. ఉగ్రదాడి ముప్పు ఉండవచ్చనే సమాచారంతో సాయుధ బలగాలు అప్రమత్తమయ్యాయి. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న భవ్య రామాలయంపై పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న అల్-ఖైదా, లష్కరే తొయిబా ఉగ్రవాద సంస్థలు భారీ దాడి జరిపే అవకాశం ఉందని భద్రతా ఏజెన్సీలకు సమాచారం అందినట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన అడ్వయిజరీని కూడా త్వరలోనే విడుదల చేయనున్నారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.అయోధ్య రామ మందిర ప్రారంభ మహోత్సవానికి హాజరు కావాలని ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ట్రస్టు సభ్యులు ఆహ్వానం అందించారు.

# గాజాలో రోజుకు 4 గంటల పాటు యుద్ధానికి విరామం



ఉత్తర గాజాపై జరుగుతున్న భీకర దాడులకు ప్రతి రోజూ 4 గంటల పాటు విరామం ఇవ్వనున్నారు. ఆ సమయంలో ఉత్తర గాజాలో ఉన్న ప్రజలు అక్కడ నుంచి తరలివెళ్లేందుకు ఆస్కారం ఉంటుందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు.

ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు వీలుగా.. యుద్ధానికి విరామం ప్రకటించాలన్న నిర్ణయం తాను అనుకున్న దాని కంటే కొంచెం ఆలస్యంగా జరిగిందని అన్నారు. హమాస్ వద్ద ఉన్న బందీలను విడిపించేందుకు , మిలిటెంట్లతో చర్చలు జరపడానికి యుద్ధాన్ని 3 రోజులు ఆపాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును కోరినట్లు వెల్లడించారు.

గాజా ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు ఉద్దేశించిన యుద్ధం విరామాన్ని ఇజ్రాయెల్ శుక్రవారం ప్రకటిస్తుందని అమెరికా జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్ కిర్బీ తెలిపారు. ఇజ్రాయెల్ సైన్యం లక్ష్యంగా చేసుకున్న ప్రాంతాల నుంచి పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు వీలుగా రెండో కారిడార్‌ను తెరిచేందుకు ఆ దేశం అంగీకరించిందని వెల్లడించారు. మరోవైపు, అమెరికా ప్రకటనను ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం ఖండించింది. హమాస్‌ను సమూలంగా నాశనం చేసే వరకు యుద్ధం ఆపేదే లేదని తేల్చి చెప్పింది. హమాస్ చెరలో ఉన్న బందీలను వెంటనే విడుదల చేయాలని భారత్ సూచించింది. రెండు వర్గాలు హింసకు స్వస్తి చెప్పాలని, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని, నేరుగా శాంతి చర్చలు జరిగే పరిస్థితులను సృష్టించుకోవాలని స్పష్టం చేసింది. రెండు దేశాలు పరిష్కార దిశగా సాగాలని పిలుపునిచ్చింది.

### పాక్‌లో సరికొత్త సంక్షోభం..

# ల్యామినేషన్ పేపర్ల కొరతతో అగిన పాస్‌పోర్ట్‌లు



పాకిస్తాన్‌లో సరికొత్త ఆర్థిక సంక్షోభం.. లామినేషన్ పేపర్ కొరత కారణంగా పౌరులకు పాస్‌పోర్ట్‌ల జారీని పాకిస్థాన్ ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో విదేశాల్లో విద్య, ఉపాధి కోసం వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న వేలాది మంది పౌరులు, విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. దేశంలో లామినేషన్ పేపర్ల కొరత కారణంగా పాకిస్తాన్ పౌరులు తమ పాస్‌పోర్ట్‌లను పొందడంలో ఇబ్బంది పడుతున్నారని ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ బుధవారం నివేదించింది. పాస్‌పోర్ట్‌లలో ముఖ్యమైన భాగం లామినేషన్ పేపర్. ఇది సాధారణంగా ఫ్రాన్స్ నుండి దిగుమతి అవుతుంది. పేపర్ కొరత కారణంగా దేశవ్యాప్తంగా పాస్‌పోర్టుల కొరత ఏర్పడిందని పాకిస్తాన్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఇమ్మిగ్రేషన్ & పాస్‌పోర్ట్స్ (డీజీఐఅండ్‌పి)ని ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. విదేశాల్లో చదువుకోవాలని ఆశించిన విద్యార్థులు, నగదు కొరతతో దేశం నుంచి వెళ్లిపోవాలనుకున్న పౌరులు పాస్ పోర్టుల కొరత సమాచారంలో కంగుతిన్నారు. తమ జీవితాలు మెరుగుపడతాయన్న ఆశలు సన్నగిల్లడంతో దేశవ్యాప్తంగా ప్రజలు విచారం పడ్డారు. యూకే, ఇటలీ దేశాల్లోని విశ్వవిద్యాలయాలలో చేరిన అనేక మంది విద్యార్థులు తమ పాస్‌పోర్ట్‌లు సమయానికి రాకపోవడంతో వెళ్లలేకపోయారు. ప్రభుత్వ శాఖ అసమర్థతకు తాము మూల్యం చెల్లించుకోవడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ హతం..



భారత్‌కు వ్యతిరేకంగా కామెంట్లు చేస్తూ.. నిత్యం వార్తల్లో ఉండే మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ లష్కరే తోయిబా గురువారం హత్యకు గురయ్యాడు. అతని సొంతగడ్డపై గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపారు. అక్రమ్ ఖాన్ అలియాస్ అక్రమ్ గాజీ ఖైబర్ ఫంక్తువా ప్రావిన్స్‌లో బజౌర్‌లో ఉంటున్నాడు. అక్కడే దారుణ హత్యకు గురయ్యాడు. 2018-20 వరకూ అక్రమ్ ఖాన్ లష్కరే తోయిబా రిక్రూట్‌మెంట్‌ని లీడ్ చేశాడు. పాకిస్థాన్‌లో భారత్‌కి వ్యతిరేకంగా ప్రచారం చేశాడు. విద్వేషపూరిత ప్రసంగాలు చేసి యువతను రెచ్చగొట్టేవాడు. లష్కరే తోయిబాలో అత్యంక కీలకమైన వ్యక్తుల్లో ఒకడిగా ఉన్నాడు. చాలా రోజుల పాటు ఆ గ్రూప్‌లో యాక్టివ్‌గా పని చేసిన అక్రమ్ ఖాన్...దాడులను ముందుండి నడిపాడు. యువకులను గుర్తించి వాళ్లని రెచ్చగొట్టి తమ సంస్థలో చేర్చుకునేలా ప్రోత్సహించాడు. అక్రమ్ కారణంగానే చాలా మంది లష్కరే తోయిబావైపు మళ్లారు. పఠాన్‌కోట్ దాడుల్లో కీలక పాత్ర పోషించిన షాహిద్ లతీఫ్ ఈ ఏడాది అక్టోబర్‌లో ఇదే విధంగా హత్యకు గురయ్యాడు. భారత్‌లో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ లిస్ట్‌లో ఉన్నాడు లతీఫ్. 2016లో Pathankot Air Force స్టేషన్‌పై దాడులు చేశాడు. జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ఈ దాడికి పాల్పడింది. ఈ దాడిలో ఏడుగురు సైనికులు వీరమరణం పొందారు.

అడవిలో నక్కి, చీకట్లో సైనిక దుస్తుల్లో వచ్చిన నలుగురు ముష్కరులు వైమానిక స్థావరంలోకి దూసుకెళ్లేందుకు యత్నించారు. భారత భద్రతా సిబ్బంది వారిని ఎదుర్కొన్నారు. ఎదురు కాల్పులు మొదలుపెట్టారు. ఐదు గంటలపాటు హోరాహోరీగా సాగిన ఈ ఎదురుకాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. జైషే మొహమ్మద్ సంస్థకు చెందిన ఉగ్రవాదులు ఈ దాడులకు తెగబడ్డారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, ఎన్‌ఎస్‌జీ, స్వాట్ బృందాలు సమన్వయంతో వ్యవహరించడంతో పెనుముప్పు తప్పింది. ముష్కరులను మట్టుబెట్టేందుకు ఐదు గంటలపాటు ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఉగ్రవాదుల వద్ద పెద్దఎత్తున ఆర్‌డీఎక్స్, గ్రెనేడ్ లాంచర్ మిషన్, 52 ఎంఎం మోర్టార్లు, ఏకే 47 తుపాకులు, జీపీఎస్ మిషన్ స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాదులు దేశంలోని వైమానిక స్థావరంపై దాడికి పాల్పడడం ఇదే తొలిసారి. ఈ ఘటనలో షాహిద్ లతీఫ్ ఉన్నట్లు భారత ప్రభుత్వం గుర్తించింది. అతడిని మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా గుర్తించింది.

# చికున్‌గున్యా వైరస్‌కు మొట్టమొదటి టీకా.. ఆమోదం తెలిపిన అమెరికా



చికున్‌గున్యాకు ప్రపంచంలోనే మొట్టమొదటి వ్యాక్సిన్‌ను యుఎస్ ఆరోగ్య అధికారులు గురువారం ఆమోదించారు. దోమల ద్వారా వ్యాపించే చికున్‌గున్యాతో జ్వరాలు, కీళ్ల నొప్పులతో బాధపడే వారికి త్వరలో ఉపశమనం లభించనుంది. ప్రపచంలోనే మొదటిసారిగా యూరప్‌కు చెందిన వాల్నేవా అనే కంపెనీ చికున్‌గున్యా వైరస్ వ్యాప్తికి అడ్డుకట్టవేసేలా వ్యాక్సిన్‌ను తయారుచేసింది. ఈ టీకా వాడకానికి అమెరికా ఆరోగ్య సంస్థ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదించింది. ఈ వైరస్‌ను టీకా ద్వారా అడ్డుకోవచ్చని ఎఫ్‌డీఏ అధికారులు చెప్పారు. 18 ఏండ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు దీనిని ఉపయోగించవచ్చని వెల్లడించారు. వైరస్ ప్రబలుతున్న దేశాల ప్రజలకు ఈ వ్యాక్సిన్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఈ వైరస్ వల్ల ప్రపంచవ్యాప్తంగా గత 15 సంవత్సరాలలో 5 మిలియన్లకు పైగా కేసులు నమోదైనట్లుగా తెలిపింది.

"చికున్‌గున్యా వైరస్‌తో ఇన్‌ఫెక్షన్ తీవ్రమై వ్యాధిగా మారుతుంది. దీనివల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ముఖ్యంగా వృద్ధులకు, అప్పటికే ఆరోగ్య సమస్యలతో ఉన్నవారికి ఎక్కువ ముప్పు" అని సీనియర్ ఎఫ్ డిఏ అధికారి పీటర్ మార్క్స్ ఒక ప్రకటనలో తెలిపారు. లిక్స్‌చిక్ పేరుతో ఈ వ్యాక్సిన్‌ను విక్రయించనున్నారు. "ఇది ఇప్పటివరకు ఆమోదం పొందని వైద్య అవసరాన్ని పరిష్కరిస్తుంది. పరిమితంగా ఉన్న చికిత్సా విధానాలతో వ్యాధిని బలహీనపరచడంతో, నివారించడంలో ముఖ్యమైన పురోగతిగా చెప్పొచ్చు" అన్నారు. టీకా ఒక్క డోస్ మాత్రమే ఉంటుంది. ఇతర వ్యాక్సిన్‌ల మాదిరిగానే చికున్‌గున్యా వైరస్ ప్రత్యక్ష, బలహీనమైన వెర్షన్ లను కలిగి ఉంటుంది. దీనికి ముందు ఈ టీకా విషయంలో ఉత్తర అమెరికాలో 3,500 మందిపై రెండు క్లినికల్ ట్రయల్స్ జరిగాయి. తలనొప్పి, అలసట, కండరాలు, కీళ్ల నొప్పులు, జ్వరం, వికారం లాంటి సైడ్ ఎఫెక్ట్స్ కనిపించాయి. ట్రయల్స్‌లో 1.6 శాతం ఈషక్ టీకా తీసుకున్న వారితో సీరియస్ రియాక్షన్స్ కనిపించా. వీరిలో ఇద్దరు ఆసుపత్రిలో చేరాల్సి వచ్చిందని చెప్పారు.


# బాల్ ట్యాంపరింగ్ వివాదంలో న్యూజిలాండ్ క్రికెటర్!



న్యూజిలాండ్ క్రికెటర్ హెన్నీ నికోల్స్ బాల్ ట్యాంపరింగ్ వివాదంలో చిక్కుకున్నాడు. టెస్టు ఆటగాడైన నికోల్స్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో న్యూజిలాండ్ క్రికెట్ నియమనిబంధనల ఉల్లంఘించినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్లంకెట్ షీల్డ్ టోర్నీలో అతడు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడడ్డాడు. మ్యాచ్‌లో అంపైర్లు నికోల్స్ బాల్ టాంపరింగ్ చేసిన ప్రయత్నాన్ని గుర్తించిన వీడియో క్లిప్ ప్రస్తుతం న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు వద్ద ఉందని అధికారులకు నివేదించారు.

కాంటెర్‌బరీ ఆటగాడైన నికోల్స్ ఆక్లాండ్ జట్టులో మ్యాచ్ జరుగుతుండగా ఉద్దేశపూర్వకంగా బంతిని హెల్మెట్‌కేసి రుద్దాడు. బంతి ఆకారాన్ని మార్చేందుకు ప్రయత్నించిన అతడు బాల్ ట్యాంపరింగ్ నేరానికి పాల్పడ్డాడు. దాంతో, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న న్యూజిలాండ్ క్రికెట్ ఫస్ట్ క్లాస్ క్రికెట్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లింది. అయితే.. నికోల్స్ విచారణకు ఎప్పుడు హాజరవుతాడు? అతడిపై ఏరకమైన చర్యలు తీసుకుంటారు? అనేది మాత్రం తెలియాల్సి ఉంది. బంగ్లాదేశ్ పర్యటన కోసం న్యూజిలాండ్ బోర్డు ఎంపికచేసిన 15 మంది బృందంలో నికోల్స్ సభ్యుడు. రెండు టెస్టుల సిరీస్ కోసం టిమ్ సౌథీ నేతృత్వంలోని కివీస్ నవంబర్ 21న బంగ్లాదేశ్‌కు బయలుదేరనుంది. అంతేకాకుండా, ఈ నెలాఖరులో బంగ్లాదేశ్‌తో జరగనున్న టెస్టు సిరీస్ కోసం న్యూజిలాండ్ జట్టులో హెన్రీ నికోల్స్ ఇప్పటికే ఎంపికయ్యాడు. కానీ బ్యాటర్ చుట్టూ ఉన్న అన్ని గందరగోళాల మధ్య, నికోల్స్ బాల్ టాంపరింగ్ ఆరోపణలపై ఇంకా వ్యాఖ్యానించలేదు.


# చికాగోలో కాల్పులు.. మహిళ మృతి



అమెరికాలోని చికాగో ఏటీఎం సెంటర్‌లో కాల్పులు జరిపిన దుండగులు.. అదే సమయంలో 32 ఏళ్ల మహిళ డబ్బులు డ్రా చేస్తుండగా కాల్చి చంపారు. బాధితురాలిని జెన్నీ ఏంజెల్ కీన్‌గా గుర్తించారు. ఈ హత్య వెనుక దొంగల హస్తం ఉన్నట్లు భావిస్తున్నారు. డబ్బు తీసుకున్న వెంటనే దుండగులు మహిళపై కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. తమరా జలిన్ జాన్సన్ (22), జాసన్ జెర్రీ జోసెఫ్ జాన్సన్ (23)లను అరెస్టు చేశారు. వారిపై హత్యా నేరం మోపారు. హత్య జరిగిన ప్రదేశానికి సమీపంలో జరిగిన దొంగతనాల్లో వీరి హస్తం కూడా ఉందని పోలీసులు తెలిపారు. వారి నుంచి పలు ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. హత్యకు గురైన మహిళకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తమ పిల్లలను పెంచేందుకు ఎన్నో ఉద్యోగాలు చేస్తున్నారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న తన తల్లిని చూసుకునే బాధ్యత కూడా ఆమె చూసింది. ఆమె ఏటీఎం నుంచి డబ్బులు డ్రా చేస్తుండగా.. లగ్జరీ వాహనంలో వచ్చిన నిందితులు మహిళపై కాల్పులు జరిపారు. దీనికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మహిళ ఛాతీపై కాల్చారు.

# చైనాలోని అతి పెద్ద బ్యాంకుపై సైబర్ దాడి

చైనాకు చెందిన అతిపెద్ద బ్యాంక్ ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ చైనా లిమిటెడ్‌పై సైబర్ దాడి జరిగింది. నవంబర్ 9న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఉన్న ఈ బ్యాంకుపై సైబర్ దాడి జరిగినట్లు కంపెనీ వెల్లడించింది. దీంతో తాము అమెరికా ట్రెజరీ ట్రేడ్‌లను నిర్వహించలేమని ICBC పేర్కొంది. దాడి ప్రభావం మరింత విస్తరించకుండా కొన్ని వ్యవస్థలను వేరుచేయడం వల్లే ట్రేడ్లను నిలిపివేయాల్సి వచ్చిందని కంపెనీ వివరించింది. వీటిని తర్వాత ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సెటిల్ చేసినట్లు వెల్లడించింది.


TELUGU PROFESSIONALS
GATEWAY TO NEXTGEN POLITICS
COME... JOIN TOGETHER
LET'S RISE TO BRING BACK THE GLORY OF ANDHRA PRADESH
PROFESSIONALS FOR CBN'S RISE TO GLORY
NOVEMBER 11 SAT, 2PM-5PM
ZONAL EVENT IN ANANTAPUR
VOTER VERIFICATION SESSION
KINDLY BRING YOUR LAPTOP
LET'S TAKE THE FIRST STEP TO REBUILD ANDHRA PRADESH
LOCATION:
M.Y.R. KALYANA MANDAPAM, ANANTAPUR, ANDHRA PRADESH - 515004.